SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303868

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ గురువారం 13-7-1972 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 101 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

సుస్థిర శాంతికి హామీ ఉన్నప్పుడే పాక్ యుద్ధ ఖైదీల విడుదల

ఢిల్లీ పత్రికా గోష్ఠిలో ప్రధాని స్పష్టీకరణ

సుస్థిరశాంతి అనేది సరిహద్దుల సమస్యతో ముడివడి వున్నదని శ్రీమతి గాంధి వివరణ

'అత్యవసర పరిస్థితి తొలగింపునకు సమయం రాలేదు'

ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 12: గత డిశంబరులో పాకిస్తాన్ దురాక్రమణ చేసిన సందర్భంలో దేశంలో ప్రకటించవలసిన అత్యవసర పరిస్థితిని తొలగించడానికి ఇంకా సమయం రాలేదని తాను భావిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

విదేశీ ప్రమాదం గణనీయంగా తగ్గినందున, ప్రభుత్వంపైనా, కాంగ్రెసుపార్టీపైనా, ఇతర పార్టీలపైనా ప్రధానమంత్రికి మంచి ప్రాబల్యం ఉన్నందున అత్యవసర పరిస్థితిని తొలగించే ఆలోచన ఉన్నదా అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

ప్రధాని సమాధానమిస్తూ, తమ పార్టీపైనా, ఇతర పార్టీలపైనా తనకు అదుపు ఉన్నట్లు చెప్పటం పోస్తూన్నదనుమని ఆమె వ్యాఖ్యానించారు.

'ఉభయ దేశాల పరస్పర సహకారానికి సిమ్లా ఒప్పందం శుభప్రారంభం మాత్రమే'

న్యూఢిల్లీ, జూలై 12:

ఉపఖండంలో సుస్థిరశాంతి నెలకొనగలదని భారత్‌కు హామీ లభించినప్పుడే, భారత్‌లోని పాకిస్తానీ యుద్ధఖైదీలను విడుదల చేయడం జరుగుతుందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

తూర్పురంగంలో పట్టుబడిన యుద్ధఖైదీల సమస్యతో మూడవ దేశమైన బంగ్లాదేశ్‌కు కూడా సంబంధం కలదని, వారి అభిప్రాయాలు కూడా పరిగణనలోకి తీసుకొనవిధే సమస్య పరిష్కారం కాజాలదని ప్రధానమంత్రి అన్నారు.

సిమ్లా అధినాయక సభ ఉపఖండంలో సుస్థిరశాంతి లక్ష్యసాధనలో ప్రయోజనకరమైన నాందిగా శ్రీమతి గాంధి అభివర్ణిస్తూ, ఇక్కడ మంచి మనం సాధించే ప్రగతి పెక్కు విషయాలపై ఆధారపడి వున్నదన్నారు.

ఈ ప్రాంతంలో సుస్థిర శాంతిని సాధించడమే భారత్ లక్ష్యమని, సరిహద్దుల సమస్యలకు దీనితో సన్నిహిత సంబంధం కలదని ప్రధాని స్పష్టం చేశారు.

దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేయడానికి తగిన సమయం ఇంకా రాలేదని ఆమె అన్నారు.

కాశ్మీర్‌సమస్య అన్నిసమస్యలపై ద్వైపాక్షిక చర్చలద్వారా పరిష్కారం సాధించాలని భారత్, పాకిస్తాన్‌లు అంగీకరించినవని శ్రీమతి గాంధి అన్నారు.

సిమ్లా అధినాయక సభలో ప్రముఖమైన అంశాలు వేటిపైన చర్చ జరుగలేదని, పాకిస్తాన్‌లో ఈ సారి జరిగే అధినాయక సభకు అజెండాకూడా నిర్ణయం కాలేదని ఆమె చెప్పారు.

ఐక్యరాజ్యసమితి నుంచి కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ ఉపసంహరించు కొనబోదని నిన్న పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో భుట్టో ఇచ్చిన హామీనా, సమస్యను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న భారత్ వైఖరికి అనుగుణమా? అని ప్రశ్నించగా కాదని ఆమె బదులు చెప్పారు.

అయితే ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ మళ్ళీ ఎత్తిన పక్షంలో అది అధినాయక ఒప్పందాన్ని ఉల్లంఘించడంగా భారత్ భావిస్తుందా?అన్న ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, ఈ ప్రశ్న హూహాగానంగా వున్నదని, అటువంటి పరిస్థితి కనుక ఏర్పడితే దానిని మనం ఎదుర్కొనవలసి వున్నదని అన్నారు.

సిమ్లా చర్చలలో భారత ప్రభుత్వం కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నదన్న జనసంఘ్ ఆరోపణను ప్రధాని ఖండించారు. విదేశీ ఒత్తిడిపై సిమ్లా ఒప్పందం కుదుర్చుకోగా జరిందన్న విమర్శను కూడా ఆమె ఖండించారు.

పాకిస్తాన్ పట్ల భారత్ విధానాన్ని గురించి శ్రీమతి గాంధి ప్రస్తావిస్తూ, భారత్—పాకిస్తాన్‌ల మధ్య సామరస్యాలు సంబంధాలు నెలకొల్పడానికి ఒకదాని తర్వాత మరొకటిగా చర్యలు తీసుకోవాలని ఇంతవరకు భారత్ సూచిస్తూ వచ్చినదని, 25 సంవత్సరాలుగా ఈ వైఖరి విజయవంతం కాలేదని, ఇప్పుడు సుస్థిర శాంతి సాధనకు మొదట ప్రయత్నించాలని మనం అభిప్రాయ పడుతున్నామని, సుస్థిర శాంతికి సరిహద్దుల సమస్యతో సన్నిహిత సంబంధం కలదని వివరించారు.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగానే మనం భావిస్తున్నామని శ్రీమతి గాంధి అన్నారు.

సిమ్లా ఒప్పందంలో కాశ్మీర్‌ను గురించిన ప్రస్తావనలో తుది పరిష్కారం అన్న మాటలను ఉపయోగించిన విషయాన్ని గురించి ప్రశ్నించగా, ఈ సమస్యకు సరిహద్దు సమస్యతో సంబంధం కలదని, ఇది తుది పరిష్కారం కాలేదని అన్నారు.

మరొక ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, కాశ్మీర్‌లో యుద్ధ విరమణ రేఖే పాడవున్నా సైన్యాల ఉపసంహరణపై నిర్దిష్టమైన సూచన ఏదీ చేయబడలేదని అన్నారు.

అంతర్జాతీయ సరిహద్దు అడ్డా దాకా విస్తరింప బడాలని మనం కోరుతున్నామా? లేక సియాల్‌కోట వద్ద నిలిచి పోవాలనా?అని

(మిగత 4 వ పేజీలో)

జూలై 10 న న్యూఢిల్లీలో కేంద్ర ప్రాంతీయమండలి సమావేశం జరిగింది. చిత్రంలో ప్రధానమంత్రి, దేశీయాంగ వ్యవహారాలశాఖ సహాయమంత్రి వున్నారు.

తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగుల బదిలీ ఉత్తర్వుపై అసెంబ్లీలో విమర్శలు

అన్యాయం జరిగినట్లయితే ఉత్తర్వును రద్దు చేయగలమని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 12

తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగులను ఆంధ్రప్రాంతానికి బదిలీచేయడానికి సంబంధించి గత జనవరి 7 వ తేదీన జారీచేసిన ఉత్తర్వు వల్ల ఆంధ్రులకు అన్యాయం జరిగే పక్షంలో ఈ ఉత్తర్వును రద్దుచేయడానికి ప్రభుత్వం వెనుకంజ వేయదని, నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రకటించారు.

రాష్ట్ర సమైక్యతను పరిరక్షించడానికే ఈ ఉత్తర్వును ఉద్దేశించినదని, రాష్ట్రాన్ని ఒకటిగా ఉంచడానికి ఇలాంటి చర్యలను ఎన్నింటినైనా ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం తీసుకోగలదని కూడా ఆయన స్పష్టం చేశారు.

ఈ ఉత్తర్వువల్ల ఆంధ్రులకు అన్యాయం జరుగుతుందని, తెలంగాణానుంచి ఆంధ్ర ఉద్యోగులను తరలిస్తేనే ఈ ఉత్తర్వు ఉద్దేశ్యమవుతుందని శ్రీ పి. వి. నరసింహారావు ప్రశ్నించారు. అలాంటి ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదని ఆంధ్ర ఉద్యోగులకు అన్యాయం జరిగే పక్షంలో దీనిని రద్దుచేయడానికి సందేహించనని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ శ్రీదాములు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, ఆంధ్ర ప్రాంతములోని తెలంగాణా ఉద్యోగులకు కూడా ఈ ఉత్తర్వును వర్తింపచేసే విషయం ఆలోచించగలమని అన్నారు.

ఈ ఉత్తర్వుపై శాసన సభలో ప్రశ్నల వర్షం కురిసింది.

అంతకు ముందు శ్రీ ఎ. శ్రీదాములు అడిగిన ప్రధాన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, ఈ ఉత్తర్వు క్రింద ఆంధ్ర ప్రాంతానికి 338 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు దరఖాస్తు పెట్టారని వారిలో 23 మందిని బదిలీ చేశారని మిగిలిన 315 గురి విషయం పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

శ్రీదాములు : ఈ ఉత్తర్వులో ఆంధ్రులకు అసాధారణ సౌకర్యాలు కలుగజేశారు. ఈ అవసరం ఎందుకు వచ్చింది.

ముఖ్యమంత్రి : ఆంధ్ర ఉద్యోగులకు సౌకర్యం కలుగజేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యము. వారు సమ్మతిస్తేనే బదిలీలు జరుగుతాయి.

శ్రీ శ్రీదాములు : ఏలూరులో బంట్రోతుగా పని చేస్తున్న తెలంగాణాప్రాంతవ్యక్తి, వరంగల్‌కు పోవాలని విన్నవించుకొంటే ప్రయత్నిస్తున్నాడు ఆంధ్రలోని తెలంగాణా ఉద్యోగులకు కూడా ఈ సౌకర్యాలు కలుగజేస్తారా?

ముఖ్యమంత్రి : ఆ బంట్రోతు విషయమై సమాచారము తీసుకుని అతణ్ణి బదిలీ చేసే విషయం పరిశీలిస్తాము. ఆంధ్రలోని తెలంగాణా ఉద్యోగులకు ఈ సౌకర్యాలు ఇచ్చే విషయం కూడా ఆలోచిస్తాము.

శ్రీ ఎస్. శ్రీనివాసులరెడ్డి : ఆంధ్రలో ఖాళీలు లేకపోయినా, ఉద్యోగాలను సృష్టించి తెలంగాణాలోని ఆంధ్ర ఉద్యోగులను సంపుతున్నారు. ఇప్పుడు ఆంధ్ర ఉద్యోగులను అందరినీ తరలిచేసి తెలంగాణా ఉద్యోగులను భారం చేయదలచుకున్నారా?

ముఖ్యమంత్రి : ఆంధ్ర పేర్పాటు దృష్టితో శ్రీ శ్రీనివాసులరెడ్డిగారు సన్నిహితులున్నారు. ఈ విషయంలో ఆయన ఏమి చెప్పినా నేనూ అర్థం చేసుకుంటాను.

శ్రీ శ్రీనివాసులరెడ్డి : ప్రశ్నోత్తరాల సమయంలో యీ ఆలోచనలుచేయడం సమంజసమా?

ముఖ్యమంత్రి: ఈ సమయం మొదట నేనే అనాలి. గౌరవ సభ్యులు మొదట అడగాలని చేశారు. ఉద్యోగుల సౌకర్యాలకోసం ప్రత్యేక ఉద్యోగాలను సృష్టిస్తున్నారు.

శ్రీనివాసులరెడ్డి : మాకు ఒక్క ఎలక్ట్రిక్ స్టాంపింగ్‌యూనిట్ వస్తుందనేటప్పుడు ఏంతో ఇరుకులో కూలుతున్న ఈ పనులు ఎందుకు చెయ్యడం.

ముఖ్యమంత్రి : ఏదేనాయితే సంబంధించిన వ్యవహారానికి ఉద్యోగుల కార్యక్రమానికి ముడిపెట్టరాదు. రాష్ట్రాన్ని ఒక్కటిగా ఉంచడానికి ఇలాంటి చర్యలు నన్నే నా ఎంత ఖర్చు అయినా చేస్తాము.

శ్రీ డి. వెంకటేశం : లక్కడ ఖాళీలు

(మిగతా 4 వ పేజీలో)

గరీబీ హఠావో కార్యక్రమం ప్రారంభం

ప్రధాని వెల్లడి: పారిశ్రామిక ఉత్పత్తి పెంచడానికి చర్యలు తీసుకొన్నట్లు శ్రీమతి గాంధి వివరణ

న్యూఢిల్లీ, జూలై 12 : "పారిశ్రామిక రంగంలో పురోభివృద్ధి ఆశించినంత వేగంగా లేకపోయినప్పటికి ఆర్థిక పరిస్థితి దిగనాసిల్లుతున్నదనుకోడానికి ఏమాత్రం ఆస్కారం లేదు" అని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇవాళ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

అయితే ఇటీవల ధరలు పెరిగాయని, పెరగడానికి కారణం వర్షాలు ఆలస్యంగా ప్రారంభమవడమేనని, అప్పుడే మళ్ళీ ధరలు తగ్గటం మొదలైనట్లు తెలియవచ్చిందని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

'గరీబీ హటావో' కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇంకా ప్రారంభించాల్సి ఉన్నదంటూ వెలువడే సూచనలను, అభిప్రాయాలను ప్రధానమంత్రి ఖండించారు. ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా ఇదివరకే ప్రారంభించాము.

ఈ కార్యక్రమానికి సంబంధించిన అనేక పనులు అమలు జరుగుతున్నాయి. ఫలితాలు కూడా కన్పించడం ప్రారంభమైంది. అని ఆమె అన్నారు.

'గరీబీ హటావో' కార్యక్రమము, ఇంకా పైకి లేవనెత్తవలసిన తెరలా ఉన్నట్లు పత్రికలు వ్రాయడం తనకు ఆశ్చర్యం కల్గిస్తోందని ఈ కార్యక్రమం ప్రారంభమైందని, కార్యక్రమానికి సంబంధించిన వివిధ అంశాలపై ఏనెలకానెల అద్భుతమైన అభివృద్ధి కనిపిస్తోందని ప్రధాని అన్నారు.

కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణంపై పూహాగానాల వల్ల ఆర్థిక సంబంధమైన అతి ముఖ్య విషయాలపై నిర్ణయాలు జరగకుండా ఆగిపోతున్నాయన్న సూచనను ఆమె ఖండించింది. ఏ మంత్రిత్వ శాఖలో కూడా విషయంపైనా నిర్ణయం ఆగిపోయినట్లు నేను వినలేదని ప్రధాని అన్నారు.

"పారిశ్రామికరంగంలో ఉత్పత్తి పెరగడంలేదు. ఈ ఏడు ఆహార పంటల పరిమాణం కూడా తగ్గేట్లు కనిపిస్తున్నది. ధరలు పెరిగే దోరణే ఉన్నది. ఈ పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థ తిర్యగ్గమనంలో పడలేదా ? అని ఒక విలేఖరి అడగ్గా ఆ అభిప్రాయముతో తానేకీభవించలేనని

"తన అదీనంలో ఏ ఏ మంత్రిత్వ శాఖలు ఉన్నాయో తెలియదని వో మంత్రిగారన్నారటా !" "ఆయన సంగతి సరే. నీకు పబ్లిక్‌లో ఏ ఏ పరీక్షలున్నాయో తెలుసాఅని!"

శ్రీమతి గాంధి బదులు చెప్పారు.

ఈ సందర్భంలో భారత ఆర్థిక వ్యవస్థ గురించి భారత సహాయక రాజ్యాల బృందము, అంతర్జాతీయ ద్రవ్య నిధి ఇటీవల చేసిన మదింపులో అనేక తీవ్ర ప్రతిబంధకాలు ఎదుర్కోవలసి వచ్చినప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధి చెందుతున్నందుకు వారందరూ ప్రశంసించారని ఆమె పేర్కొన్నారు.

అనుకోని బరువు బాధ్యతలు పైన పడకుండా, ఇతర చిక్కులు తలయెత్తకుండా ఉండి ఉన్నట్లయితే పారిశ్రామికరంగంలో పురోభివృద్ధి కూడా ఎంతో బాగుంది ఉండేది. చిక్కులకు, ఆలస్యానికి కారణమైన పరిస్థితులను తొలగించి పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి పెంచడానికి చర్యలు తీసుకోడమైందని ప్రధానమంత్రి వివరించారు.

మంత్రుల నివాసానికి ప్రైవేట్ భవనాల సౌకర్యం

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 12 : 1971 ఏప్రిల్ ఒకటవ తేదీ నాటికి మంత్రులకు కేటాయించిన ప్రైవేట్ భవనాలు 11 అని, వీటికి 71—72లో అద్దె, భవనాల అభివృద్ధి మొదలైన వాటి క్రింద రు. 110,688.74ఖర్చు అయిందని నేడు శాసన సభలో శ్రీ డి. వెంకటేశం ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జవాబు చెప్పారు.

ప్రభుత్వ భవనాలు అద్దెకు ఇస్తూ, మంత్రుల కోసం ప్రైవేట్ భవనాలు అద్దెకు తీసుకుంటున్నారని శ్రీ వెంకటేశం ప్రశ్నించగా ముఖ్యముగా నివాసానికి ఉపయోగపడే భవనాలను ప్రభుత్వం అద్దెకు ఇవ్వటం లేదని ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

ఈ ఖర్చు చేయడంకన్నా శాసన సభ్యుల హాస్టల్స్‌లో మంత్రులకు రెండేసి గదులు కేటాయించరాదా అని శ్రీ సి.వి.జె.రావు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి బదులు చెబుతూ ప్రతి మంత్రికి పది గదులు అయినా అవసరమవుతాయని, ఇప్పుడు ఉన్న భవనాలలోని గదులు సరిపోవడం లేదని విజిటర్లు ఫిర్యాదు చేస్తున్నారని చెప్పారు.

భవనాలు చెడ్డవికావు. ప్రముఖులు, అధికారులు, విదేశస్థులు వస్తుంటారు. వారికి సదుపాయాలు చూపాలి అని అన్నారు.

హాస్టల్‌లో ఉన్న క్వార్టర్స్ తమకు చూపడం లేదని శాసన సభ్యులు అంటున్నారని అక్కడ మంత్రులకు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పారు.

శ్రీ ఎస్. వెంకటరత్నం ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, ఫర్నీచరు మూడేండ్లుగా భవనాలు కట్టడం లేదని అంతక్రితం ఆరు ఇళ్లు కట్టామని చెప్పారు.

శ్రీ వెంకటేశం అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఢిల్లీలో మంత్రుల వద్దకు వచ్చే విజిటర్లు తక్కువని అక్కడి భవనాలు మన వాటికన్నా చిన్నవి కాదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ వంకా సత్యనారాయణ, అడిగిన ప్రశ్నకు ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీ అన్సారీ జవాబిస్తూ జిల్లాస్థాయి ఆసుపత్రులలో గర్భస్రావ చికిత్సాలయాలను నెలకొల్పడం జరుగుతోందని, తాలూకా స్థాయి ఆసుపత్రులలో కొన్నింటిలో మాత్రం ఈ చికిత్సాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

వైద్య చికిత్స ద్వారా గర్భస్రావానికి అవకాశమిచ్చే కేంద్ర చట్టం గత ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వచ్చిందని రాష్ట్రంలోని టీచింగ్ ఆసుపత్రులలో ఈ విభాగాలు ఉన్నాయని ఇంత వరకు ఈ చట్టం క్రింద 107 మంది మహిళలు ప్రయోజనం పొందారని కూడా ఆయన చెప్పారు.

గర్భస్రావానికి సబ్సిడీ ఇస్తారా అని శ్రీ శ్రీనివాసులరెడ్డి ప్రశ్నించగా దానిని పరిశీలించగలమని మంత్రి జవాబు ఇచ్చినప్పుడు సభ్యులంతా నవ్వారు.

గుంటూరు జిల్లా వినుకొండలో రు. 11,67,300 ఖర్చుతో విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్‌ను నిర్మించే ప్రతిపాదన ఉన్నదని, అయితే 72—73 కార్యక్రమంలో దీన్ని చేర్చలేదని, 73—74లో చేర్చే విషయం పరిశీలించవలసి ఉందని శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నకు విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీమతి జయప్రద జవాబు చెప్పారు.

—:o:—

తమిళనాడులో విద్యుత్ సప్లయిపై ఆంక్షలు రద్దు

మద్రాసు, జూలై 12: తమిళనాడులో జూన్ 19 నుంచి విద్యుత్ సప్లయిపై విధించిన ఆంక్షలను నేటి నుంచి తొలగించినట్లు అధికార ప్రకటన జరిగింది. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీరు చేరిక, సైనూరు నుంచి తగిన సప్లయి వచ్చిన ఫలితంగా ఈ నిర్ణయం జరిగింది.

రాష్ట్రంలో విద్యావంతుల్లో దారుణమైన నిరుద్యోగం

హైదరాబాదు, జూలై 12 : ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధి కార్యాలయాల్లో గత ఏప్రిలు రిజిస్టరు అయిఉన్న జాబితా ప్రకారం—3000 మందిపైగా ఇంజనీరింగ్ పట్టభద్రులు 7,300 మంది పైగా డిప్లొమా హోల్డర్లు నిరుద్యోగులుగా ఉన్నారు.

వీరిలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పట్టభద్రులు అధిక సంఖ్యాకులుగా ఉన్నారు. డిప్లొమా హోల్డర్లలో 2900 మంది మెకానికల్ ఇంజనీర్లు ఉన్నారు.

మెడికల్ పట్టభద్రులు 1100 మందిపైగానూ, సైన్సు—ఆర్ట్సు పట్టభద్రులు 20,000ం మంది కూడా నిరుద్యోగులలో ఉన్నారు.

కార్మికశాఖ సమర్పించిన శాసన సభలో చర్చకు ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ అంజయ్య ఈ విషయాలు వెల్లడించారు.

ఉపాధ్యాయులుగా శిక్షణ పొందుతున్నవారిలో నిరుద్యోగులు సెకండరీగ్రేడ్ వారు 1106 మంది, హయ్యర్ గ్రేడ్‌వారు 1106 మంది ఉన్నట్టు ఈ నెల 5వ తేదీన శాసన సభలో విద్యా మంత్రి శ్రీ భాట్టం శ్రీనివాస్ వెల్లడించారు.

కమతాల పరిమితుల సంఘం సిఫార్సులను దిగజార్చే ప్రసక్తే లేదు

ప్రధానమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 12 : కమతాలపరిమితుల సంఘం సిఫార్సులను ఏ ముఖ్యమంత్రి దిగజార్చే ప్రసక్తియే లేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో స్పష్టంచేశారు.

వివిధ రాష్ట్రాలకు వివిధ సమస్యలు ఉన్నవని, వాటిని పరిశీలించి న్యాయంగా ప్రభుత్వ విధానానికి లోబడి సామరస్యం సాధించాలని కూడా ఆమె అన్నారు.

మరొక ప్రశ్నకు శ్రీమతి గాంధి ప్రత్యుత్తరమిస్తూ మిగులు భూములను పంపిణీ చేయవలసిన అవసరానికి అభిశోత్పత్తిసాధించవలసిన అవసరానికి మధ్య వైరుధ్యం ఏమీ లేదనీ, ఈ రెంటి నిష్పత్తులలోనూ కూడా శ్రద్ధ చూపవలసి ఉన్నదనీ అన్నారు.

భూమిలేనివాణ్ణి ప్రత్యేకించి పంచి యివ్వడానికి లేనంత భూమి లేదని లంగరిస్తూ కొద్దిమందికి పరీ ఎక్కువ భూమి అప్పజెబుతున్నారనేందుకు అభ్యంతరం కూడా నసీబుకింద లేదని శ్రీమతి గాంధి అన్నారు. ఎంత భూమి అయ్యమైనా, సాధ్యమైనంత ఎక్కువ నుంచి లేని వారికి పంచిపెట్టడం అవసరమని చెప్పారు.

"అవసరం కలవారం దరికే లభించక పోయినప్పటికీ పంపిణీ చేయడానికి వీలైనది పంపిణీ చేయవలసిందే నని శ్రీమతి గాంధి అన్నారు.

పట్టణాలలో అస్తులపై పరిమితులు విధించాలని ప్రభుత్వం గట్టిగా అనుకుంటుందా?అని ఒక విలేఖరి ప్రశ్నించగా, పట్టణాలలో అస్తులపై పరిమితులు సూచించడానికి ప్రభుత్వంలోని వివిధ శాఖలు ఆలోచిస్తున్నాయని, ప్రభుత్వంలోనిగాని, పార్టీలోనిగాని ఎవరికీ ఇదమిత్థమైన అభిప్రాయం లేదని ప్రధానమంత్రి ప్రత్యుత్తరమిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ శృతనిశ్చయం

కాంగ్రెసు పార్టీ తాను ఏ కార్యక్రమాన్ని అయితే ప్రజల ముందు ఉంచుతుందో, దానిని అమలు చేయడానికి కృతనిశ్చయమైనదని శ్రీమతి గాంధి పునరుద్ఘాటించారు.

ఎవరి ప్రసంగం ఎలా ఉన్నా దీనిలోపలేదో మార్పు ఏమీ వుండదని కూడా ఆమె తెల్పారు.

పార్టీ విధానాలకు కట్టుబడి లేనివారిని గూర్చి ఇటీవల తాము చేసిన విమర్శ, "అతివాదులకు", "రైతులాటీకి" కూడా వర్తిస్తుందని ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు.

అయితే అతివాదులు కాంగ్రెసు పార్టీలోనే ఒక పార్టీగా ఉన్నారని, లేదా పార్టీకి అంతరాత్మలా పని చేస్తున్నారనీ మరొక విలేఖరి చేసిన సూచనను శ్రీమతి గాంధి ఆమోదించలేదు. వారు కేవలం "బాగా ఉన్నవారు ఎంతోమంది కొందరు యువజనులు మాత్రమే" నని ఆమె వివరించారు.

"వారిలో కొందరు చాలా వృద్ధులు" అని ఒక విలేఖరి చమత్కారంగా అన్నాడు.

శ్రీమతి గాంధి : కొందరు ఒక్కవయసువారు, యువకులు ఉన్నారు.

ప్రజాసోషలిస్టు పార్టీకి సభ్యత్వం రద్దు చేసిన తరువాత కాంగ్రెసు పార్టీతో సాన్నిహిత్యం కోసం సోషలిస్టు ఇంటర్నేషనల్ కాంగ్రెసు పార్టీ చేరుతుందా?అని ఒక విలేఖరి ప్రశ్నించగా, పట్టణాలలో అస్తులపై పరిమితులు సహా ఖరీ అడిగాడు.

శ్రీమతి గాంధి : ఆ విషయం పరిశీలిస్తాం.

సి. పి. ఐ. ప్రతినిధి వర్గం, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీలో చర్చలు జరిపిన అనంతరం మాస్కోలో జారీ అయిన సమిష్టి ప్రకటన పై వ్యాఖ్య నించవలసిందని ఒక విలేఖరి కోరాడు. ఆ విలేఖరి తనప్రశ్న పూర్తి చేస్తూ, "'సి. పి. ఐ. మీకు ప్రధాన మద్దతుదారు కదా" అని కూడా అన్నారు.

శ్రీమతి గాంధి ఉద్రిక్తతతో ప్రత్యుత్తరమిస్తూ, "మా పార్టీకి ప్రధాన మద్దతుదారులు భారత కమ్యూనిస్టు పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో మీకు ఆ విషయం తెలిసి వుండాలి"అని అన్నారు.

సి. పి. ఐ.—సి. పి. ఎమ్.యు.ం మధ్య జరిగిన సంతకాల పెట్టగాని, సోషలిస్టు ఇంటర్నేషనల్‌లో సంతకాల పెట్టగాని నూరు నెలాంటి ఖర్చుంది ఉండదని నేను భావిస్తున్నాను. వారు ఇక్కడ ఏమి చేస్తారన్నదే మాకు కావాలి"అని కూడా శ్రీమతి గాంధి అన్నారు.

న్యూఢిల్లీ, జూలై 12 : శ్రీ కె. రాజారాం, తమిళనాడు గృహనిర్మాణ శాఖామంత్రి నేడిచ్చిన ప్రధానని కలుసుకున్నారు. ఆ రాష్ట్రములో రైతులు అందోళన అనంతరం పరిస్థితులను గురించి ఏవి ముఖ్య సమాలోచనలు జరిగినట్లు తెలుస్తున్నది.

టెక్నికల్ ఎడ్యుకేషన్

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే నడుపబడుతున్న అగ్రికల్చరల్ డ్రాయింగ్ లోయర్‌గ్రేడ్, హయ్యర్‌గ్రేడ్ పరీక్షలకు తెలుగులో 4 నెలలు శిక్షణ. ఈ కోర్సు పాసయిన వారు అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంటులోను, హైస్కూళ్లలోను డ్రాయింగ్ టీచర్స్, టీచర్స్, ఫీల్డ్‌మెన్‌గను, డ్రాయింగ్ టీచర్స్‌గను పని చేసి నెలకు రు.150 నుండి 250 రు. వరకు జీతం పొందవచ్చును. అర్హత 8 వ తరగతి పాస్. ఎస్. ఎస్. ఎల్. సి. సి. యు. సి., సదస్సు తరగతి, మెట్రిక్ పాస్ లేక నెలంతే అంబిన నిర్వాణి నిర్వాహకుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము స్వారంటీగా పొందవచ్చును. హాస్టలు సదుపాయము, వయస్సులో నిబంధనము లేదు. అనంతపూర్, మచిలీపట్నం, నిజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, హైదరాబాదు, వరంగల్, కరీంనగర్, శ్రీకాకుళం, విశాఖపట్నం, నిజమండపరం, తీనమరం, తణుకు, రాజమండ్రి, కాకినాడ, కరీంనగర్ మొదలయిన సెంటర్స్‌లో పరీక్షలకు హాజరు కావచ్చును. నివరములకు అప్లికేషనుకు రు. 1.50 ఎం.ఒ. చేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్, M. వెంకటరామణ
శ్రీ రమణ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్,
మెయిన్‌రోడ్. రాజోలు, తూ.గో.జిల్లా

మిషనరీ అమ్మకము

మంచి కండిషనులోనున్న 50 హెచ్.పి. బ్రైలార్స్ ట్రాక్టర్ అమ్మకమునకు గలదు. నివరములకు వెంటనే శ్రీ ఎం. రవీంద్రరెడ్డి "విజయవిల్లా" లాళాగూడ, సికింద్రాబాద్—17. వారితో సంప్రదింప గోరదమైనది. ఫోన్ నెంబర్లు: 71313 మరియు 71444.

కనబడుటలేదు

పెరియపాళయంలో తేది 12—9—71 నుండి కోటిలింగం అనే బాలుడు కనిపించుటలేదు. బాలుని వయస్సు: 8 ఏండ్లు. పొడవు: 3½ అడుగులు. చామనచాయ. తమిళం మాత్రమే మాట్లాడగలడు. తల్లిపేరు పూంగావనం. తండ్రి పేరు జేవన్. అన్న పేరు: సెన్నాము. గ్రామం పేరు: దేవ్రంపట్టు. ఇతని తల్లి తండ్రులు వీరు కనిపించని నాటినుండి అనారోగ్యవంతులుగా నున్నారు. అబ్బాయి ఆచూకీ తెలిసినవారికి, లేక స్వయంగా నిలువకొని క్రింది విలాసమునకు వచ్చినవారికి మా కృతజ్ఞత తెలుపుచూ, తగు విధముగా సత్కరించబడుదురు. ఎం. విశ్వనాథ మొదలియార్,
1/5, వెంకయ్యర్ వీధి, బాష్టిబాసు,
మదరాసు—1. తమిళనాడు.

విశాఖపట్నం ఫారెస్టు డివిజను వేలం ప్రకటన

విశాఖపట్నం ఫారెస్టు డివిజనులో వంట చెరకు, మరియు పి. ఎస్. టి. కూపులు, ఇతర కూపులు, తదితర అటవీ ఫలసాయము జె. 17—7—72 ఉదయం 11—00 గంటల నుండి శ్రీ విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరువారి కార్యాలయములో, విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేతగాని, వారిచే అనుమతించబడిన ఏ ఇతర అటవీశాఖాధికారి చేతగాని బహిరంగముగా వేలము వేయబడును.

వివరములకై విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయములోగాని దాని అనుబంధమైన ఫారెస్టు రేంజి ఆఫీసులోగాని పోస్టు ద్వారా, లేక స్వయముగా సంప్రదించవచ్చును.

(సం) సి. వేణుగోపాల్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, విశాఖపట్నం—2.

శ్రీ సర్వోదయ కాలేజి,
ప్రశాంతి భవనం, పత్తేఖాన్ పేట,
నెల్లూరు—3.

క్రొత్తగా ప్రారంభింపబడిన కాలేజీలో యీ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు దాఖలు చేయగోరడమైనది.

1. ఇంగ్లీషు, తెలుగు, హిందీ, హిస్టరీ, ఎకనామిక్స్, మేథమేటిక్స్, మరియు కామర్స్ లెక్చరర్లు (ఒక్కొక్క సబ్జెక్టునకు ఒక్కొక్కరు కావలెను.)
2. ఇంగ్లీషునకు ఒక జూనియర్ లెక్చరరు మరియు తెలుగునకు ఒక ట్యూటర్.

అర్హతలు: ఆ యా సబ్జెక్టులందు 50% కు తక్కువ లేకుండా I లేక II వ తరగతి ఎం.ఏ., ఎం.కామ్., ఎమ్.ఎస్‌సి. మాత్రమే దరఖాస్తు చేయవలెను. స్టాటిస్టిక్స్ డిప్లొమా లేక స్టాటిస్టిక్స్ అప్షనల్ సబ్జెక్టుగల అభ్యర్థులు మాత్రమే మేథమేటిక్స్ లెక్చరరు ఉద్యోగమునకు దరఖాస్తు చేయవలెను. హిందీ రెండవ భాషగా కోరుకొనువారు అభిలషించుటపై హిందీ భాషా బోధ్య చేయు విషయము ఆధారపడియుండును. జీతము: యు.జి.సి. స్కేల్సు ప్రకారము యివ్వబడును.

అర్హతలు, వయస్సు, అనుభవము వగైరా అవసరమైన వివరములతో గల దరఖాస్తులు యీ క్రింది సంతకము దారునకు తేది 20 జూలై 1972 నాడు లేక అంతకుముందుగా చేరునట్లు పంపగోరడమైనది. ఈ దరఖాస్తుల యొక్క కాపీలు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ రిజిస్ట్రారువారికిని, నెల్లూరు డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు వారికిని కూడా పంపుకొనవలెను. ఇప్పటికే ఉద్యోగమునందున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సరియైన మార్గముద్వారా పంపవలెను.

పూర్తి అర్హతలు గల అభ్యర్థులు తమ స్వంత ఖర్చులమీద తేది 24 జూలై 1972 వ. 8 గంటలకు కాలేజి అవరణమునందు జరుగబడు ఇంటర్వ్యూకు సరాసరి హాజరు కాగోరడమైనది.

సి. వి. సుబ్బరాయుడు,
సెక్రటరీ & కరస్పాండెంట్.

చలన చిత్ర పరిశ్రమ ఉద్యోగులకు కనీస వేతనాల సంఘం ఏర్పాటుకు యోచన

అసెంబ్లీలో మంత్రి శ్రీ అంజయ్య వెల్లడి: కార్మిక ఉపాధి శాఖ పద్దుల ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 12: చిత్ర నిర్మాణం, ఎడిటింగ్, ప్రదర్శనలతో సహా చలనచిత్ర పరిశ్రమలోని ఉద్యోగులకు, ఇండస్ట్రీ పరిశ్రమలోని ఉద్యోగులకు, అనుబంధ రంగం, కలుపు పనులలో పని చేసే కార్మికులకు, కనీస వేతనాలు నిర్ణయించబడుతాయి, సంఘాలను నియమించే ప్రతిపాదనలు, ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు, కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఇవాళ శాసనసభలో తెలియజేశారు.

కార్మిక ఉద్యోగ మరియు శాఖలకు సంబంధించి రు. 1,99,99,600లు వ్యయపు కానుల పద్దులను సభవారి ఆమోదం కొరకు శ్రీ అంజయ్య ప్రవేశపెడుతూ, ఇన్డస్ట్రియల్ పరిశ్రమ, వర్కర్స్, సినిమాలు, ఇంజనీరింగ్ వంటి పరిశ్రమలలో, రాష్ట్ర స్థాయి త్రైపాక్షిక పరిశ్రామిక సంబంధాల సంఘాలను ఏర్పాటు చేయటానికి సంకల్పించినట్లు పేర్కొన్నారు.

సభాపతి శ్రీ పీదతల రంగారెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

కార్మిక వ్యవహారాల జాతీయ కమిషన్ సిఫార్సుల ప్రకారం, మూడు సంవత్సరాల కొక పర్యాయము షెడ్యూలు ఉద్యోగాల అన్నిటికీ వేతనాల కనీసపు రేట్లను నిర్ణయించాలని కూడా, ప్రభుత్వము నిర్ణయించినట్లు శ్రీ అంజయ్య వివరించారు.

శ్రీ అంజయ్య తమ పద్దులను వివరిస్తూ ఇంకా ఇలా పేర్కొన్నారు

సామ్యవాద సరళి సమాజాన్ని రూపొందించాలంటే అదాయంలో వ్యత్యాసాలు తగ్గించడమే కాకుండా అందరికీ సమానావకాశాలు కల్పించవలసి ఉంటుంది. సమాజంలోని ఏ వర్గంగానీ, వ్యక్తిగానీ, స్వలాభాపేక్ష పరులు దూరి పడకుండా ఉండే విధంగా సమాజాన్ని తీర్చి దిద్దవలసి ఉంటుంది. పని తావులలో సమాజపరమూ, దయాన్వితమూ అయిన పని పరిస్థితులు కల్పించేట్లు చూడవలసి ఉంటుంది. కార్మికులకు తగినంత ప్రతిఫలం లభించేట్లు చూడవలసిన బాధ్యత కూడా ఉన్నది. ఈ లక్ష్యాలు సఫలం కాకపోతే మనం సాధించిన ప్రగతి, సార్థకం కాదు.

రాష్ట్రంలో పారిశ్రామిక శాంతి నెలకొని ఉండేటట్లు చూడటం కార్మిక శాఖ తొలి కర్తవ్యం అయివున్నది. పారిశ్రామిక శాంతిని కాపాడటంతోపాటు ఫ్యాక్టరీల చట్టం, వేతనాల చెల్లింపు చట్టం, ప్రగతి సహాయ చట్టం, బోనస్ చెల్లింపు చట్టం, కార్మికసంఘాల చట్టం, పనివారలపై పర్యవేక్షణ చట్టం, వర్కింగ్ జర్నలిస్టుల సర్వీసుల, స్థితిగతుల, తదితర నిబంధనల చట్టం, కాంట్రాక్టు లేబర్ చట్టం, కనీస వేతనాల చట్టం, ఆంధ్రప్రదేశ్ దుకాణాల, వ్యాపార సంస్థల చట్టం, బాయిలర్ల చట్టం వంటి వివిధ శాసనాలను ఈ శాఖ అమలుపరచవలసి ఉన్నది. సంక్షేమ కేంద్రాల ద్వారా కార్మికుల సంక్షేమం కూడా ఈ శాఖ చూస్తున్నది. సబ్సిడీ పాండ్ పారిశ్రామిక గృహ నిర్మాణ పథకం వినియోగం ఈ శాఖను అప్పగించబడింది.

పని విలువధరలు 1971లో పెట్టిన పని రోజులు లెక్కకు మనిషి చేసే పని రోజులు అనగా మ్యాన్‌డేస్ సంఖ్య తగ్గింది. మన రాష్ట్రంలో 1970లో 4,24,30,8 పని రోజులు మ్యాన్ డేస్ నష్టం కాగా, 1971లో అంత కంటే చాలా తక్కువగా 1,71,979 పని రోజులు మ్యాన్ డేస్ నష్టపోవటం జరిగింది. ఈ ఏడాదిలో నష్టపోయిన పని రోజుల సంఖ్య తరుగుదల కావడానికి సమ్మెలలో తక్కువమంది కార్మికులు పాల్గొనటమే కారణం. పరిశ్రమవారీ త్రైపాక్షిక సంఘాలు — బట్టల పరిశ్రమ, చక్కెర, సిమెంటు, ఇంజనీరింగ్ వంటి కొన్ని వ్యవస్థీకృత పరిశ్రమవారీ రాష్ట్ర స్థాయి త్రైపాక్షిక పారిశ్రామిక సంబంధాల సంఘాలను ఏర్పాటు చేయడానికి కూడా ప్రభుత్వం సంకల్పించింది. ఈ సంఘాల ఏర్పాటుకు తగు చర్యలు కూడా తీసుకుంటున్నది. సంప్రదింపుల ద్వారాను, పుష్కలగ్రత్తం ద్వారాను తమలో ఉన్న విభేదాలు పార్టీలు వ్యక్తం దంగా, పరిష్కరించుకోటానికి వీలుగా ఒక వేదికను కలిగించటమే ప్రభుత్వ లక్ష్యమై ఉన్నది. ఈ సంఘాలను ఏర్పాటు చేయటం మూలంగా, వివాద వ్యవహారాలు చాలా వరకు అగ్గిపోగలవని ఆశించబడుతున్నది.

ఉమ్మడి విద్యాహక మండలి సభలు:— ఉమ్మడి విద్యాహక మండలుల ఏర్పాటును, పారిశ్రామిక సంస్థ యజమాన్యంలో కార్మికులు డైరెక్టరులుగా నియామకం జేయబడానికి సభలు ఆమోదింపజేయబడింది. రాష్ట్రంలోని సహకార బ్యాంకుల ఉద్యోగులకు సంబంధించి ప్రతిపాదనలు ఒక కార్మిక ప్రతినిధి చొప్పున ప్రాతిపదికన ఇవ్వాలని యీ విషయంలో ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

"పారిశ్రామిక సంస్థలో పని చేసే కార్మికులు డిస్‌ఛార్జ్ డిస్‌మిస్ ద్వారా తమ సభ్యులను, కోల్పోయినప్పుడు, లేదా వారికి కుట్టబడిన మెత్తాలు కాలుష్యపూరితమైనవి గాను విధిగా నారు క్లెయిము చేయువలసి వచ్చినప్పుడు లేదా కార్మిక న్యాయస్థానాలు పారిశ్రామిక వివాదాలలో సమర్పించిన అవి కేసులను నడుపుకోవటంలో తమ స్వంత పని లేకుండా పుష్కలమయిన పారిశ్రామిక వివాదాలలో లేదా, కార్మిక న్యాయస్థానాలు చేసిన నిర్ణయాలు, లేదా ఇచ్చిన తీర్పులు వెల్లడిచేసి నివాలు చేస్తూ, హైకోర్టులో గానీ, సుప్రీంకోర్టులోగానీ యాజమాన్యవర్గాలు రిట్‌లు, అప్పీళ్ళు చేసిన ఫలితంగా జరిగిన సదైన న్యాయాలలో పుష్కలంగా ఆర్థికరూపంగా సహాయం మంజూరు చేయటానికి సంబంధించిన సభలన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

"1970 కంట్రాక్ట్ లేబర్ (క్రమబద్ధీకరణ, రద్దు) చట్టం 1971 ఫిబ్రవరి 10వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనికి సంబంధించి రూపొందించిన నియమావళి 1971 సెప్టెంబరు 9వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. ఈ చట్టానికి, నియమావళికి వ్యతిరేకంగా పొందరు కంట్రాక్టర్లు హైకోర్టులో దరఖాస్తులు చేసినందుకుగా హైకోర్టు 1972 జనవరి 24వ తేదీ గల ఉత్తర్వు ద్వారా సదరు చట్టంలోని, నియమావళిలోని నిబంధనలు అనేకం జరుపకుండా నిర్బంధం చేసింది. ఈ విషయంలో న్యాయసంబంధమైన చిక్కులను, తొలగించటానికి ప్రభుత్వం అవసరమైన చర్య తీసుకుంటున్నది

బోనసు చెల్లింపు చట్టం:—బోనసు చెల్లింపు సవరణ జరిగే విషయం. 1965 బోనసు చెల్లింపు చట్టం క్రింద లేబర్ కమిషనర్‌లు, డిప్టీ లేబర్ కమిషనర్‌లు, ఇన్‌స్పెక్టర్‌లుగా పనిచేస్తున్నారు. కొత్త జిల్లా ఏర్పడినప్పుడు ఒంగోలులో పారిశ్రామిక శిక్షణ సంస్థను నెలకొల్పే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉంది.

"సూటూరు వారానాల ద్రవ్యపర్ల శిక్షణకు సంబంధించిన కొత్త పథకం విషయంలో ప్రణాళిక బడ్జెట్‌లో కేటాయింపు చేయబడింది. సూటూరు వారానాలను నడుపడంలో ఒక క్రమబద్ధమైన శిక్షణను ఇవ్వడం ద్వారా రోడ్డు ప్రమాదాలనుతగ్గించాలనేఅభిప్రాయంతో రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టాలని ఉద్దేశించబడింది.

చర్చ వివరాలు

కార్మిక—ఉపాధికల్పన శాఖల నడ్డపై కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ చేబోలు పల్లి శ్రీకృష్ణ చర్చను ప్రారంభిస్తూ, పారిశ్రామికులలో రిట్రెంచ్‌మెంట్ నివారించి నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయునంత కాలం పారిశ్రామిక రంగంలో శాంతి దుర్లభమని అన్నారు. పారిశ్రామిక రంగంలో అశాంతికి ప్రభుత్వానే బాధ్యత అని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రంగం పరిశ్రమలలో రిట్రెంచ్‌మెంట్‌ను ఆయన నిరసించారు. ప్రభుత్వరంగం పరిశ్రమలో బోనస్ చట్టాన్ని వర్తింప చేయు నందుకు శ్రీ శ్రీకృష్ణ నిశితంగా విమర్శించారు. ఈ సందర్భంలో హైకోర్టు తీర్పును గౌరవించడం లేదని ఆయన అన్నారు.

చక్కెర, సిమెంటు కార్మికుల వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులు చట్టబద్ధంగా అమలు జరిగేట్లు చూడాలని ఆయన కోరారు.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి (కాం) నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యావంతులైన నిరుద్యోగులు 20 లక్షల మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఎక్కువ మందికి ఉపాధి కల్పించవానికిగాను పదవీ విరమణ వయోపరిమితి తగ్గించాలని సూచించారు.

శ్రీ గడే వీరాంజనేయశర్మ (కాం) మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల మంది పారిశ్రామిక కార్మికులు ఉన్నారని, 800 ఫ్యాక్టరీలు వేలాది దుకాణాలు ఉండగా, కార్మిక శాఖ సిబ్బంది తగినంత లేదని పేర్కొన్నారు. అవసరమైన సిబ్బంది లేకుండా కార్మిక సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆయన ప్రశ్నించారు. కార్మిక ఉపాధిశాఖలకు ఎక్కువ నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

త్రైపాక్షిక సమావేశాలు జరిపి కనీస వేతనాలు చెల్లించాలని ఎన్నటినుంచో చెబుతున్నారు. పరిస్థితులు క్రమక్రమంగా ఆందోళనకరంగా మారుతున్నాయి. ఇప్పటికీ

హరిజనులపై అత్యాచారాల విచారణకు ఉన్నత స్థాయీ సంఘాలు

ఐ. జి., తదితర ఉన్నతాధికారులతో ఏర్పాటు : అసెంబ్లీలో శ్రీ మండలి వెల్లడి : దళిత వర్గాల కోసం 2 సహాయ సంస్థల స్థాపనకు ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జులై 12:

హరిజనులపై అత్యాచారాలకు సంబంధించిన ఫిర్యాదుల విచారణకు ఇన్‌స్పెక్టర్ జనరల్ హోం, విద్యాశాఖల అధికారులతో రాష్ట్ర స్థాయిలోను, పోలీసు సూపరింటెండెంటు, విద్యాశాఖ అధికారి, జిల్లా పరిషత్ కార్యదర్శి, సాంఘిక సంక్షేమ అధికారి, ఆయా జిల్లాలలో వెనుకబడినజాతుల, హరిజన శాసనసభ్యులతో జిల్లా స్థాయిలోను సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిందని, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నిన్న శాసనసభలో తెలిపారు.

సాంఘిక సంక్షేమ శాఖ పద్దుపై శాసన సభలో జరిగిన చర్చకు మంత్రి సమాధాన మిచ్చారు. 13 కోట్ల రెండు లక్షల 12 వేల రూపాయిల పద్దుకు సభ ఆమోదం తెలిపింది.

సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

హరిజనులపై అత్యాచారాలు జరుగుతున్నాయని నన్నిన ఫిర్యాదుల విచారణకు ఒక పోలీసు అధికారిని నియమించి, నివేదిక తెప్పించడం జరిగిందని, తమ విధిని నిర్వర్తించని అధికారులపై చర్య గైకొని ఏర్పాట్లు జరిగాయని ఫిర్యాదుల విచారణకు సాధారణ పరిపాలనా శాఖ ప్రధాన కార్యదర్శి వర్యవేక్షణ క్రింద ఒక బృందం ఏర్పాటుచేయజలిందనిమంత్రి చెప్పారు. చాలా చోట్ల ఈ నియమనలు జరుగుతున్నమాట నిజమేనని అంగీకరిస్తూ, ప్రభుత్వం అప్రమత్తంగా ఉండి చర్య గైకొన గలదని మంత్రి హామీ యిచ్చారు.

రెండున్నర కోట్ల మంది వెనుకబడిన వారు ఉన్న రాష్ట్రానికి పదమూడు కోట్ల రూపాయలు చాలవని మంత్రి అంగీకరించారు. అరవై అయిదు కోట్ల రూపాయల ఖర్చుతో హరిజనులకు యిండ్లు నిర్మించడానికి తలపెట్టిన కార్యక్రమానికి సంబంధించి ఈ ఏడాది కేంద్రం నుంచి పదిహేను కోట్ల రూపాయిల మేరకునహాయం రాగలదని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

మంత్రి యింకా యిలా చెప్పారు : వనతి గృహాలలో వాసు మాత్ర సంస్థలు ఉన్నాయని గౌరవ సభ్యులు శ్రీమతి ఈశ్వరీబాయ్ అన్నారు. అధికారులు కూడా విధ్యాధారులుగా ఉన్నారని ఆమె ఆలోచించారు. ఇది యిప్పటి పరిస్థితికాదు. మా శాఖ అధికారులు చాలా శ్రద్ధపడి పని చేస్తున్నారు. అందులో డైరెక్టర్ ముఖ్యంగా వాలుగు పెద్ద కార్యక్రమాలు, నెత్తిన వేసుకుని, అహోరాత్రాలు పని చేస్తున్నారు. క్రమంగా ఆర్థిక వనతిని బట్టి హరిజన వనతి గృహాలన్ని ప్రభుత్వం నిర్వహించడమే మేము పెట్టుకున్న లక్ష్యం. దీనికి లుప్పట్లన్ని చెప్పలేము. సామర్థ్య సంస్థ అయితే ప్రభుత్వం యిప్పుడు ఎంతమాత్రం సహాయం చెయ్యడం లేదు.

"బలహీన వర్గాల సముద్ధరణకు, వారి ఆర్థిక స్థితి మెరుగు పరచడానికి ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించింది. ఇరవై లక్షల ఎకరాల బంజరు భూములు పేదలకు పంచి పెట్టింది. అది పరిగా జరిగిందో లేదో చూడడానికి ఒక విచారణ సంఘాన్ని వేస్తున్నాము. హరిజనులకు వెనుకబడిన జాతులకు రెండు సహాయసంస్థలు పెట్టాలని అనుకుంటున్నాము. ఒక కోటి రూపాయల నిధి పెడితే వదికోట్ల రూపాయలు పైనించి తెచ్చి యిలా రెండు వ్యవస్థలకు బురపై కోట్ల రూపాయలు మీకరించి గలిగితే ఏమైనా కార్యక్రమాలు అమలు చేయగలము అనే దృష్టితో ఉన్నాము.

"ఉద్యోగాలలో కూడా తాత్కాలిక ఉద్యోగాలలో ముఖ్యంగా కొన్ని స్థానాలు వారికి కేటాయించాలనే నిర్ణయానికి వచ్చాము. వారికి కేటాయించిన ఉద్యోగాలు సరిగా వస్తున్నాయా లేదా అని జిల్లా స్థాయి సంఘాలు పరిశీలన చెయ్యవచ్చు. ప్రమోషన్ విషయంలో కేటాయింపు అమలు జరపడం కష్టం. జిల్లా కలెక్టరుగా ఉన్న శ్రీ వోబయ్యను భూమి సంస్కరణల నిమిత్తం, ఇంకొక జిల్లా కలెక్టర్ అయిన శ్రీ వేమూలను సహకార సంఘాల అదనపు రిజిస్ట్రార్‌గాను, శ్రీ చంద్రయ్యను మత్స్య శాఖ డైరెక్టర్‌గా తీసుకు వచ్చామంటే రాష్ట్ర స్థాయిలో పేదలను సముద్ధరించే పథకాలను హరిజనులైన ఈ అధికారులు సముద్ధరించగలరు అనే విశ్వాసంతో వారిని రాష్ట్ర స్థాయికి తీసుకు వచ్చాము"

ఇక్కడ శ్రీమతి ఈశ్వరీబాయ్‌కి, మంత్రికి కొంత కూర్చణ జరిగింది. కీలక స్థానాల్లో ఉన్న వారిని అప్రధానమైన ఉద్యోగాలకు తెచ్చారని, ప్రక్కదారి పట్టించారని శ్రీమతి ఈశ్వరీబాయ్ అనగా, మంత్రి ఆ ఆరోపణను ఖండించారు. అయితే యితర కులాల ఉద్యోగులు ఆ పథకాలు అమలు చేయలేరని మంత్రి ప్రకటించాలని ఈశ్వరీబాయ్ అనగా, అన్ని కులాల ఉద్యోగులు ఆ పథకాలను అమలు జరుగుతాయని, కిలైతే ప్రత్యేక అభిమానంతో పనులుచెస్తారని రాష్ట్ర స్థాయికి వారిని తెచ్చామనీ, దానిని పరిగా అర్థం చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ సందర్భంలో మంత్రి "అమ్మా" అని గౌరవ సభ్యురాలిని ఉద్దేశించి అంటూ ఉండగా, మంత్రి అధ్యక్ష స్థానాన్ని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు అయ్య అయిన తమను అమ్మా అని సంబోధించడం తమను అవమానం చేస్తున్నట్లేనని అధ్యక్ష స్థానంలో ఉన్న శ్రీ రంగారెడ్డి సందేహించగా, మంత్రి అందుకు క్షమాపణ చెప్పుకున్నారు.

జిల్లా కలెక్టర్లుగా హరిజనులను నియమించడం కుదరదు శ్రీమతి ఈశ్వరీబాయ్‌తో బాటు, కాంగ్రెసు సభ్యులయిన శ్రీమతి సుమిత్రాదేవి, డాక్టర్ లింగయ్య ప్రభృతులు అభ్యంతరం తెలిపారు.

మంత్రి శ్రీ కృష్ణారావు తమ సమాధానం కొనసాగిస్తూ యింకా యిలా చెప్పారు : "పేదలకు న్యాయం చేసే పనులకు కూడా అపార్థం కల్పించడం అన్యాయం. హరిజనులకు భూమి సంస్కరణలవల్ల వచ్చే భూములు, యిళ్లు, కట్టుకునే స్థలాలు యివ్వడానికి సంకల్పించాము. హరిజనులకు యిళ్ల స్థలాలు సేకరించడానికి ప్రత్యేక శాసనం కూడా ఆలోచనలో ఉంది. అడవుల శాఖామంత్రిని, పురపాలక సంఘాల శాఖామంత్రిని కూడా ఈ విషయంలో సహకరించవలసిందిగా కోరాము. హరిజన వనతి గృహాలకు మూడు కోట్ల రూపాయిలు కేటాయించాము. ప్రభుత్వం కొత్తగా 59 వనతి గృహాలుపెట్టింది. సరిగా పని చెయ్యకుండా ఉన్న 30 వనతి గృహాలను తీసివేశాము. చెంగల్‌రెడ్డి సంఘం నివేదికలోని సిఫార్సులు యిదివరకే అమలు చెయ్యాలని చూస్తున్నాము.

"వారాడు హాస్టల్ చాలా బాగా జరుగుతోందని ఆ సంఘంవారు చెప్పారు. ఏదో చిన్న సర్దుబాట్లు చేసుకోవచ్చునన్నారు. కలెక్టర్ నివేదిక కూడా తెప్పించాము. డైరెక్టర్ అక్కడికి వెళ్లి విచారించాక తగు చర్య తీసుకుంటాము.

"సాంఘిక సంక్షేమశాఖ అంటే వనతి గృహాలు, ఉపకార వేతనాలు మాత్రమే అనే భావాన్ని తొలగించి, యిది పేదల సముద్ధరణ శాఖ అని మేముఆచరణలో చూపదల్చుకున్నాము. సంక్షేమ కార్యక్రమాలు భిన్న శాఖల క్రింద ఉన్న వాటిని ఏక వ్యవస్థ క్రిందికి తేవడానికి పరిపాలనను పునర్వ్యవస్థీకరించ దలిచాము. ఈ జనాభా గురించి లెక్కలు సేకరణ కేంద్ర ప్రభుత్వందే అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కూడా వివరాలు తెప్పించడానికి కృషి చేయగలదు."

కొత్త తీర్మానాలు ఏగి పాయాక పద్దుకు ఆమోదం తెలిపి సభవారు సభను వేటి ఉదయానికి వాయిదా వేశారు.

సిమ్లా ఒప్పందం : ఆఫ్ఘన్ రాజు హర్షం

కాబూల్, జూలై 12 : భారత్, పాకిస్తాన్ మధ్య సిమ్లాలో కుదిరిన ఒప్పందం పట్ల ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్‌షా హృదయపూర్వకంగా హర్షం వ్యక్తం చేస్తూ, ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తత, భయం, సంఘర్షణ స్థానే నేరుగా చర్చలకు, అవగాహనకు కొత్త అధ్యాయాన్ని యీ ఒప్పందం ప్రారంభించగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఉద్రిక్తతతో గడచిన సుదీర్ఘ సంవత్సరాల అనంతరం తొలిగా గైకొనబడిన శుభ ప్రదమైన ఈ చర్యవల్ల, ఉభయ దేశాల మధ్య గల విభేదాలను తమ తమ జాతీయ ప్రయోజనాలకనుగుణంగా పరిష్కరించుకొనే మార్గాల అన్వేషణ సాధ్యం కాగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సమూహాన మిస్తూ, శాంతి, సౌభాగ్యాలు అవిభాజ్యాలని, ఉపఖండం సమస్యలు అన్నవిస్తాన్‌ను కూడా ప్రభావితం చేస్తాయని భారత్ గుర్తెరిగే ఉన్నదని చెప్పారు.

ఉపఖండం వ్యవహారాల్లో ఒక కల్లోలిత పట్టం నుంచి యిప్పుడే బయట పడ్డామని, విభేదాలను గౌరవ ప్రదంగా, శాంతియుతమైన న్యాయంగా, శాశ్వతంగా పరిష్కరించుకోవాలనే ప్రధానంగా భారత్ కృషి చేస్తున్నదని రాష్ట్రపతి అన్నారు. ప్రతి భారతీయుడు, ముఖ్యంగా యిటీవల అంచనా కట్ట సాధ్యం గాని యిబ్బందులు బాధలు పడిన ఉపఖండంలోని లక్షలాది ప్రజలు ఆశిస్తున్నది యిదే నని ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీలో జనసంఘ్ కార్యకర్తల అరెస్టు

న్యూఢిల్లీ, జులై 12: సిమ్లా ఒప్పందానికి నిరసన తెలుపుతూ జనసంఘం కార్యకర్తలు నిన్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించి రాందిపిచాక్‌లో పెద్ద ఊరేగింపు జరిపినపుడు 180 మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

గిరిజనుల పిల్లలకు లలితకళల్లో శిక్షణ

ప్రభుత్వంచే కొత్త పథకం అమలు : అసెంబ్లీలో మంత్రి భీమ్‌రావు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 12: కొండజాతి ప్రజల పిల్లలకు నాట్యం, సంగీతం, నాటకాలు ఇతర లలిత కళల్లో శిక్షణ నివ్వడానికి ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త పథకం చేబట్టనున్నట్లు కొండజాతుల వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. భీమ్‌రావు నిన్న శాసన సభలో చెప్పారు.

కొండ జాతుల సంబంధమున్న పద్దుపై చర్చకు సమాధానం ఇస్తూ ఆయన పై విషయం చెప్పారు.

చర్చ అవతరణ శ్రీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి భవనం అయిప్రద, కొండజాతుల శాఖామంత్రి శ్రీ భీమ్‌రావు సమాధానాలు ఇవ్వగానే సభ ఈ రెండు పద్దులకు ఆమోదం తెల్పింది.

కొండజాతుల ప్రజల స్థితి మెరుగు కొరకు ఈ ఏడాది ప్రభుత్వం విస్తృతంగా పథకాలు చేబడుతున్నదని శ్రీ భీమ్‌రావు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో కొండజాతుల ప్రజలకు ఉపాధి కల్పన నిమిత్తం ఒక జనుపనార పరిశ్రమ నెలకొల్పబడగలదనే విశ్వాసం ఆయన వెల్లడించారు. ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం తో ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతున్నవని ఆయన అన్నారు.

స్త్రీ సంక్షేమ కార్యక్రమాలు

స్త్రీ సంక్షేమ కార్యక్రమాలు ప్రస్తుతం జిల్లా కేంద్రాలలో నే అమలు జరుగుతున్నవనీ వాటిని గ్రామాలలో కూడా అమలు చేయవలసిన అవశ్యకత పున్నదనీ, ప్రజాప్రద స్త్రీ సంక్షేమ శాఖ పద్దుపై చర్చకు సమాధానం ఇస్తూ చెప్పారు.

ఈ శాఖకు ఈ ఏడు రు. 57 లక్షలే కేటాయించబడినప్పటికీ వున్న నిధులతో వీలైనన్ని లాభదాయకమైన కార్యక్రమాలు త్వరితగతిని అమలు జరగగలవని ఆశిస్తున్నారు. ఉద్యోగాలు చేసుకునే మహిళలకు వసతి గృహాలు నడుపడానికిస్వచ్ఛందసంస్థలకు అవసరమైనమేరకు కృషి, సహాయపడడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఆమె చెప్పారు.

స్త్రీలకు ప్రత్యేకంగా ఉపాధి కల్పన కార్యాలయాలు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు సాధ్యం కాదని ఆమె చెప్పారు. అంతకు ముందు శ్రీయుతులు పి. వి. కె. రావు (ఇం) పి. హెచ్. వెంకటరావు (కాం.) శ్రీమతి ఎం. లక్ష్మీదేవి (కాం) తిరుమలయ్య పి. ఎస్., కె. వి. కేశవులు (కాం) మహమ్మద్‌అహ్మద్ (కాం) శ్రీమతి జె. తేజశ్రీబాయ్ (లేబ) చర్చలో పాల్గొన్నారు.

అత్యవసర పరిస్థితి రద్దు సమస్య

పాకిస్తాన్‌తో శాంతి ఒప్పందం కుదిరిన తర్వాతనే పరిశీలన

న్యూఢిల్లీ, జులై 12 : పాకిస్తాన్‌తో శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకొన్న తర్వాతనే దేశంలో అత్యవసర పరిస్థితిని రద్దు చేసే సమస్య గురించి భారత ప్రభుత్వం పరిశీలించ గలదని నిన్నటిరోజుకల తెలియవచ్చింది.

అత్యవసర పరిస్థితిని రద్దు చేసే సమస్య ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో లేదని అధికార వర్గాలవారు చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో నీటి తీరువా రేట్లు నూటికి నూరుశాతం పెంపు

బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ సేఠి ప్రకటన : ఒకటి నుంచి పది ఎకరాలలోపు కమతాలపై పన్ను

భోపాల్, జులై 12: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మధ్యప్రదేశ్ బడ్జెట్‌ను ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేఠి నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించారు. పిటిపోరుదల సౌకర్యం వున్న అన్ని రకాల వ్యవసాయ భూములపై ఎకరానికి ఆయిదు రూపాయల చొప్పున అదనపు పన్నును ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో విధించింది.

గ్రామీణాభివృద్ధికి వనరులను సమకూర్చే నిమిత్తం వ్యవసాయ భూములపై పన్ను విధించాలని కూడా ప్రభుత్వం సంకల్పించింది.

వ్యవసాయ పన్నుల సరించి ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేఠి వివరిస్తూ ఒక ఎకరంవరకు గల కమతాలపై పన్ను వుండదని, ఒక ఎకరానికీ, పది ఎకరాలకు లోపుగల కమతాలపై గతంలో చెల్లించిన భూమి శిస్తు రేటు స్థాయిలో పన్ను విధించబడుతుందని అన్నారు. దీని వల్ల 8.2 కోట్ల రూపాయిల ఆదాయం వస్తుంది.

ఆన్ని భూములకు నీటి తీరువా రేట్లను నూటికి నూరు శాతం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిస్టర్ చౌరుపులకు సరిఫలాయ్యే నీటి వినియోగంలో మార్పులు చేసే రేటుకు ఇది వర్తించదు.

అమ్మకం పన్ను రేట్లను 11 శాతంనుంచి 12 శాతానికి పెంచివట్లు, అమ్మకం పన్ను నుంచి మినహాయింపబడిన వస్తువులకు కూడా పన్ను వర్తింపజేస్తున్నట్లు శ్రీ సేఠి వెల్లడించారు.

ఈ బడ్జెట్‌లో 10.24 కోట్ల లోటును మిగులు వు చూపించారు. ఆదాయం 296.66 కోట్లుగాను వ్యయం రు. 286.42 కోట్లుగాను వున్నది.

మెక్ గవర్న్‌కు డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వం

అమెరికా అధ్యక్ష పదవికి పోటీకి

మియామీబీచ్, జులై 12 : అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేసేందుకు డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వాన్ని సెనెటర్ జార్జి మెక్‌గవర్న్ నిన్న చేజిక్కించుకొన్నారు.

సెనెటర్ హ్యూబర్ట్ హంఫ్రీ పోటీ నుంచి తప్పుకోవడంతో పార్టీ అభ్యర్థిత్వం మెక్‌గవర్న్‌కు లభించింది.

శ్రీ హంఫ్రీ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ నామినేషన్ జాబితా నుంచి తన పేరును ఉపసంహరించుకొన్నానని అయితే తాను నమ్మిన సిద్ధాంతాల కోసం తన పోరాటాన్ని కొనసాగింప గలనని ప్రకటించారు.

ఇక్కడ పార్టీ సదస్సులో తనకు మద్దతు తెలిపిన 400 మంది ప్రతినిధుల పేర్ల జాబితాను ఆయన విడుదల చేశారు.

తాను మెక్‌గవర్న్‌ను బలపరచడం లేదని ఆయిన స్పష్టం చేశారు.

పార్టీ అభ్యర్థిత్వంపై నేడు లాంఛన ప్రాయంగా వోటింగ్ జరుగుతుంది.

—:o:—

న్యూఢిల్లీ, జులై 12 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి జులై 14వ తేదీన కాబూల్ నుంచి ఢిల్లీ వచ్చేటప్పుడు ఆయన విమానం పాకిస్తాన్ మీదుగా ప్రయాణం చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించినందుకు భారత ప్రభుత్వం అసంతృప్తి, ప్రకటనను వ్యక్తం చేసింది.

బలహీన వర్గాల సంక్షేమానికి కొద్ది మొత్తాల కేటాయింపు

శాసనసభలో పలువురి నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 12 : బలహీన వర్గాలకు ఉద్దేశింపబడిన సాంఘిక సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో స్వల్ప మొత్తం కేటాయించడం పట్ల నిన్న శాసనసభలో పలువురు అధికార ప్రతిపక్ష సభ్యులు నిశితంగా విమర్శించారు.

సాంఘిక సంక్షేమం, స్త్రీ సంక్షేమశాఖ పద్దులపై నిన్న శాసనసభలో రెండవ రోజు జరిగిన చర్చలో బోగస్ విద్యార్థి వసతి గృహాలను అంత మొందించడానికి గట్టి చర్యలు తీసుకోవాలని సభ్యులు సూచించారు.

ఉప సభాపతి శ్రీ చవటి జగన్నాథరావు అధ్యక్షత స్థానంలో ఉన్నారు.

స్వతంత్ర తెలంగాణా ప్రజాసమితిసభ్యుడు శ్రీ బి. రత్నసభాపతి చర్చను ప్రారంభిస్తూ బలహీన వర్గాలకు సరియైన నిర్వచనం యివ్వవట్టయితే దానివల్ల మెలుకంటె కీడు ఎక్కువ జరుగ గలదన్నారు. బలహీన వర్గాలకు ఉద్దేశించిన పథకాలు ఏయే కులాలకు వర్తించేదీ స్పష్టంగా తెలియ జేయాలని ఆయన కోరారు.

వెనుకబడిన తరగతులకు వృత్తి కళాశాలలో సీట్లు కేటాయింపు సక్రమంగా జరుగడం లేదని ఆయన నిమర్శించారు. ఆయా కులాల సాంఘికంగా విద్యా విషయంగా సాధించిన అభివృద్ధి ప్రాతిపదికపై బలహీన వర్గాలను నిర్ణయించాలని శ్రీ రత్నసభాపతి సూచించారు.

శ్రీ కావర నారాయణ (కాం) గీత పారిశ్రామికుల వల్ల ప్రభుత్వానికి వచ్చే పన్నులు ఆ వర్గం శ్రేయస్సుకు వినియోగించాలని సూచించారు. హరిజన వెనుకబడిన తరగతులకు నిర్మించిన్నట్టే గృహాలకు గృహ యజమానుల నుండి వసూలు చేసే వాయిదా సొమ్ము హెచ్చుగా ఉందనిఆయన అన్నారు.

శ్రీ కె. రంగదాసు (అభ్యుదయ పక్షం) హరిజనులకు మంచి నీటి వసతి సక్రమంగా లేదని విమర్శించారు. పోషకాహారం పథకం నిధులు స్వాహా చేయబడుతున్నారని ఆయన ఆరోపించారు.

బిక్షాటన నిర్మూలనకు బిల్లు

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (జం) మాట్లాడుతూ బిక్షాటన నిర్మూలనకు నిన్న శాసనసభ సమావేశంలోనయినా బిల్లు తీసుకు రావాలని సూచించారు. బిక్షకులకు పునరావాసం కల్పించాలని దానికి దేవాదాయ ధర్మాదాయ సంస్థల నికర ఆదాయంపై 20 శాతం లెవీ విధించాలని ఆయన కోరారు. అంతేగాక పురపాలక సంఘాలకు వచ్చే పన్నులలో ఒకటి శాతం బిక్షాటన నిర్మూలనకు వినియోగించాలని శ్రీ అయ్యపురెడ్డి చెప్పారు.

శ్రీ పంకా సత్యనారాయణ (కాం) మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లుగా ఉన్న హరిజనులను ప్రభుత్వం ఉపకార్యదర్శులుగాను, శాఖాధిపతుల కార్యాలయాలకు బదిలీ చేయడం సమంజసం కాదన్నారు. బలహీన వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి జిల్లా కలెక్టరు పంటి కీలక పదవులలో హరిజనులు ఉండాలని, ఆయన వివరించారు. బోగస్ వసతి గృహాలను అరికట్టాలని వృద్ధాప్యపు పెన్షన్‌ను ఎక్కువ మందికి వర్తింప జేయాలని శ్రీ సత్యనారాయణ కోరారు.

కుమారి ఎస్. కమల (కాం) బాలవాడి, శిశు విహార్‌లు ప్రతివంచాయితీ సమితిలోను ఏర్పాటు చేయాలన్నారు. అస్పృశ్యత నివారణకు హరిజనుల గృహాలను గ్రామ మధ్యలో నిర్మించాలని ఆమె సూచించారు.

శ్రీ సయ్యద్ హసన్ (మజ్లిస్) గిరిజనులకు విద్యా సౌకర్యాలు పెంపొందింప జేయాలన్నారు.

శ్రీమతి పండమ్ము (కాం) సికింద్రాబాద్ కంటోన్మెంటు ప్రాంతంలో పేదలకు గృహ నిర్మాణ పథకం అమలు చేయాలన్నారు.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు (కాం) హరిజనులకు యింట్ల స్థలాలు పట్టాలు యివ్వాలని కోరారు. హరిజన గిరిజన వెనుకబడినతర గతులకు జీవితభీమా సంస్థ నిర్మించే గృహాల సమూహాలను ఆయా ప్రాంతాలకు తగినట్టుగా రూపొందించాలని ఆయన సేర్కొన్నారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి (ఇం) తెలంగాణా హరిజనాభ్యుదయానికి ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు.

శ్రీమతి దెందులూరి భానుతిలకం (కాం) కవులు, పండితులకు కూడా ప్రభుత్వమే ఇండ్లు కట్టించి యివ్వాలన్నారు.

శ్రీ కె. లింగయ్య (కాం) రాష్ట్ర బడ్జెట్‌లో 60 శాతం సాంఘిక సంక్షేమ పద్దులకు కేటాయించాలన్నారు. హరిజనులపై అత్యాచారాలను నివారించాలని ఆయన కోరారు.

శ్రీ పి. వెంకటేశం (ఇం) వృత్తి కళాశాలలు, ఉద్యోగులలో మొరకబడిన తరగతుల వారికేటాయింపులు అమలు జరుగడం లేదన్నారు. భిక్షుక గృహాలు నెలకొల్పాలని ఆయన కోరారు.

శ్రీమతి పగడాలు (కాం) పేదల ఉపాధికల్పనకు పథకాలు తీసుకోవాలని కోరారు.

కుమారి రత్నబాయ్ (కాం) గిరిజన ప్రాంతాలలో స్త్రీ పదవులకు కుటుంబనియంత్రణలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాలలో ఉచిత పాఠశాలలు ఉన్నచోట్ల బాలికల మీద గృహాలు నెలకొల్పాలని కోరారు.

శ్రీ టి. బుచ్చి (ఇం) హరిజనులకు ఉన్న సౌకర్యాలు గిరిజనులకు ఏర్పింప జేయాలని అన్నారు.

డా. పి. చక్రధరరావు (ఇం) మద్యానారాలు ఉన్నచోట్ల కుటుంబనియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆంధ్ర ప్రాంతంలో లంబాడీలను ఏర్పింప చేస్తున్న సౌకర్యాలు తెలంగాణా ప్రాంతంలో కూడా అమలు చేయాలన్నారు.

శ్రీ అయ్యన్న (కాం) హరిజనులకు కట్టిన ఇండ్లకు వారు సకాలంలో వాయిదా చెల్లించక పోతే వడ్డీపై విధించే అపరాధ సుంకాన్ని రద్దు చేయాలన్నారు. అస్పృశ్యతను పాటించే వారిని జైలు శిక్షలేని నేరస్తులుగా పరిగణించాలని ఆయన చెప్పారు.

కౌన్సిల్ ఎన్నికల్లో జనసంఘ్ విజయం

తెలంగాణా ప్రాంతంలోని మూడు పట్టభద్రుల స్థానాలలో రెండు పార్టీ కైవసం

హైదరాబాద్, జులై 12: తెలంగాణాలోని పట్టభద్రుల నియోజక వర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో మొత్తం మూడు స్థానాలలోను రెండింటిని నిన్న జనసంఘం గెలుచుకొన్నది. మూడవ స్థానం ఫలితం ఇంకా వెలువడలేదు.

హైదరాబాద్ పట్టభద్రుల నియోజక వర్గంలోని రెండు స్థానాలలోను ఒక స్థానాన్ని జనసంఘం నాయకుడు శ్రీ వి. రామారావు గెలుచుకున్నారు. రెండో స్థానం కొద్ద ఓట్ల తేడాతో నిన్న అర్ధరాత్రి వేళ కూడా కొనసాగుతోంది. శ్రీ రామారావు 13 వ లెక్కింపులో గెలిచారు. కోటా ప్రకారం 441834 వోట్లు రావలసి వుండగా ఆయనకు 442100 వోట్లు లభించాయి.

శ్రీ రామారావు ఇదివరలో కూడా ఇక్కడ నుంచే శాసనమండలికి గెలుపొందారు.

వరంగల్లు సీటునుంచి శ్రీ ఎల్. ఎస్. రాజు ఎన్నిక

హైదరాబాదు, జులై 12 : భారతీయ జనసంఘం అభ్యర్థి శ్రీ ఎల్. ఎస్. రాజు తెలంగాణా పట్టభద్రుల నియోజక వర్గం (వరంగల్లు) నుంచి శాసన మండలికి జరిగిన ఎన్నికలో గెలుపొందారు.

శ్రీ రాజు తమ సమీప ప్రత్యర్థి శ్రీ గోపాల్ రావును ఆరు వందలవోట్ల తేడాతో నోడించారు. వోట్ల వివరాలు: పోలయిన వోట్లు— 5860. చెల్లని వోట్లు — 203. శ్రీ ఎల్. ఎస్. రాజు— 2854, శ్రీ గోపాలరావు— 2259.

కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో సమగ్ర అభివృద్ధి పథకాలు

'ప్రకాశం శతజయంతి' జిల్లా కమిటీ నిర్ణయం

విజయవాడ, జులై 12: కృష్ణాజిల్లాలో ఒక గ్రామాన్ని ప్రకాశం శతజయంతి గ్రామముగా ఎన్నుకుని ఆంధ్రకేసరికి అత్యంత ప్రియమైన అభివృద్ధి పథకాలను ఆ గ్రామములో, అమలు చేయాలని, కృష్ణాజిల్లా ప్రకాశం శతజయంతి కమిటీవారు నిర్ణయించారు. పదవ తేదీ సాయంకాలం విజయవాడలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వి. గిరి అధ్యక్షతన యీ కమిటీవారు సమావేశమై శతజయంతి ఉత్సవాలను ఆగస్టు రెండవవారంలో జరపాలని నిర్ణయిస్తూ ఆరు ఉప సంఘాలను ఒక సారధ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు.

సారధ్య సంఘంలో ఉపసంఘాల అధ్యక్షులు సభ్యులుగాను, జిల్లా కలెక్టర్ శ్రీ గిరి అధ్యక్షులుగాను వుంటారు. ఆర్థిక ఉపసంఘానికి జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కుమారస్వామిరెడ్డి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. గ్రామాభివృద్ధి ఉపసంఘానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షులుగాను, జిల్లా పంచాయతీ ఆఫీసర్ ఆనీవీరగాను వుంటారు. సావనీర్ ఉపసంఘానికి శ్రీ కొడాలి ఆంజనేయులు అధ్యక్షులుగాను, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ భండారు పర్వతాలరావు కన్వీనర్‌గాను వుంటారు. విద్యా సంస్థలలో ప్రకాశం గారి పేరిట స్కాలర్‌షిప్‌లు, పతకాలు ఆవిర్భావం చేసి అమలు చేయటానికి ఏర్పాటైన ఉపసంఘానికి డి. ఇ. ఓ. శ్రీ ఎస్. వెంకటస్వామి కన్వీనర్‌గాను, విజయవాడ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రాఘవాచారి అధ్యక్షులుగాను వుంటారు. పబ్లిసిటీ ఉపసంఘానికి శ్రీ వి. నాగేశ్వరరావు అధ్యక్షులు, జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ పిడపర్తి రామకృష్ణరావు కన్వీనరుగా వ్యవహరిస్తారు. ఇది గాక ఉత్సవాలకు ఉపసంఘాన్ని కూడా నేకరు. ఈ సంఘాలలో సమితి అధ్యక్షులు మ్యూనిసిపల్ చైర్మన్‌లు స్థానిక సంస్థల ప్రతినిధులతో పాటు కొందరు అధికార ప్రముఖులను కూడా నేకరు. ఈ ఉపసంఘాలన్నీ ఒక 10 లోపులో కార్యక్రమాన్ని ఒక రూపానికి తెచ్చి తిరిగి సమావేశం కావాలని నిర్ణయించారు.

—:o:—

న్యూఢిల్లీ, జులై 12 : భారత వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్‌చీఫ్ మార్షల్ పి. సి. లాల్ పదవీ కాలాన్ని మరొక ఆరునెలలు పొడిగిస్తున్నట్లు రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఆయన పదవీ కాలం జులై 15తో ముగియవలసి ఉన్నది.

చర్మవ్యాధులు

అన్ని రకాల చర్మవ్యాధులకు—ఎగ్జిమా, చర్మంచిట్లుట, రసి కారుట, స్పోరిసిస్, స్పర్శజ్ఞానం లేకపోవుట, —పెద్ద అవుషధములు శాశ్వత నివారణ నిస్తుంది.
అతిమాత్ర వ్యాధి: దీర్ఘకాలంగా యీ వ్యాధితో బాధ పడువారు, మా మందులను వాడ

గంటల పంచాంగం

శ్రీ పరీధావి సం. ఆషాఢ శు. తదియ 1972వ సం. జులై 13 గురువారం సూర్య: శు. తదియ: రా.8.51, ఆశ్లేష ప. 1.56, వర్జ్యం: రా. 2.06 మొదలు 3.43 వరకు.

1972వ సం. జులై 14 శుక్రవారం సూర్య: శు. చవితి: రా. 8.42, మఘ: ప. 2.18, వర్జ్యం: రా. 10.39 ఘటలు 12.19 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొనరించిన నవవర యత్నియము తన మనంబునకును దా నరులకు నది సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్ (సుభాషితము)

శ్రీ పరీధావి సం. ఆషాఢ శు. తదియ గురువారం

అమెరికా ఆర్థిక సహాయం

—o·o—

అమెరికా మొదలైన దేశాల నుంచి ఆర్థిక సహాయం అంటూ అందకపోతే దేశం ఏమో అయి పోతుందన్న అభిప్రాయం ఆది నుంచీ కొందరి కొందరిలోఉంటూ వచ్చింది. అప్పులతో అభివృద్ధి అన్న వాదాన్ని లేవదీసినవారు గూడా కొందరు ఆర్థికనిపుణులు ఉన్నారు. అప్పులను ఖండించిన వారూ ఉన్నారు. అయితే భారతదేశం తన అభివృద్ధి కృషికిగాను విదేశీ సహాయాన్ని ఎప్పుడు గాని తలకి మించి తీసుకోలేదని, ఆ విదేశీ సహాయం అంకెలను పరిశీలిస్తే తెలుస్తుంది. ఇంతవరకు దాదాపు నాలుగు ప్రణాళికలు అమలు జరిగి ఐదవ ప్రణాళికను రచించుకుంటున్న సందర్భంలో ఈ సమస్యను కొంత పరిశీలించుకోవచ్చు. ఏ సందర్భంలో అయినా భారతదేశం తాను అభివృద్ధి కార్యక్రమాలకు నిర్ణయించుకున్న ప్రణాళికా పెట్టుబడిలో సుమారు 25 శాతం మొత్తాన్ని మాత్రమే విదేశాలనుంచి సహాయం క్రింద గ్రహించింది. అనగా ఒక ప్రణాళిక మీద వంద రూపాయలు ఖర్చు పెడుతుంటే, అందుకు అవసరమైన ద్రవ్యాధారాలలో 75 రూపాయలను దేశంలోను, 25 రూపాయలను ఇతర సంపన్న రాజ్యాల దగ్గర సమకూర్చుకున్నది.

ఈ సమకూర్చుకున్న విదేశీ సహాయం, నిజానికి సహాయం కాదు; అప్పు. దాని మీద వడ్డీ ఉంటుంది. ఆ అప్పును వడ్డీని భారతదేశం తీర్చలేదన్న అపప్రథ ఇంతవరకు కలగలేదు. కాబట్టి విదేశీ సహాయాన్ని గురించి అది ఏదో అప్పనంగా వస్తున్నదని భావించేవారు ఎవరైనా ఉంటే, వారు ఈ విషయాలను గట్టిగా అవగాహన చేసుకొనడం అవసరం.

విదేశీ సహాయం అన్నది—ఆ సహాయాన్ని పుచ్చుకొనే దేశానికి అది ఎంత ముఖ్యమో, ఇచ్చే దేశానికీ అంతే ముఖ్యం. ఇది ఆ సహాయంచేసే దేశానికి ఎగుమతుల జాబితాలలోనికి వస్తుంది. పైగా ఈ ఎగుమతికి ఇతర ఎగుమతులకు లేని ప్రయోజనం ఒకటి గూడా ఉంది. ఈ సహాయం చేసే దేశాలు కొన్ని, దానిని రాజకీయమైన ఆయుధంగా గూడా వాడుతూ వచ్చాయి. అమెరికావారు ముఖ్యంగా ఈ సహాయాన్ని తమ విదేశాంగ విధానంలో ఒక భాగంగా, ఆయుధంగా ప్రయోగిస్తూ వచ్చారు. అందువల్ల ఈ సహాయం విషయంలో ఎవరు ఏమి మాట్లాడినా అన్నీ తెలుసుకు మాట్లాడ్డం అవసరం అవుతున్నది. అక్కడ లవలేశ జ్ఞత ప్రమాదకరం.

ఉదాహరణకు అమెరికా కొంత కాలంక్రిందట భారతదేశానికి ఆర్థిక సహాయాన్ని అపుచేసింది. ఎందుకు చేసింది? ఇది అర్థం చేసుకుంటే, అసలు ఈ ఆర్థిక సహాయలక్షణం అర్థం అవుతుంది. అది అర్థమైతేనే గాని ఆ సహాయాల యొక్క అంతఃస్వరూపం అర్థంకాదు.

ఆ తరువాత ఇటీవల ఆ ఆర్థిక సహాయం పునరుద్ధరణ విషయం గురించి కొన్ని కొన్ని వార్తలు, వదంతులు ప్రచారంలోనికి వచ్చాయి. కాని ఆ వార్తలు వదంతులుగానే మిగిలిపోయాయి. అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూతగా శ్రీ కానర్లీ అనే ఆయన ఇటీవల కొన్ని వర్ధమానదేశాలలో సంచారం చేశారు. ఆయన ఆ దేశాలవారితో చెప్పినట్లు చెప్పబడుతున్న మాటలను బట్టి చూస్తే, అమెరికాకు ఇప్పుడు పూర్వం ఎత్తులో సహాయం చేయడం కష్టం అయిపోతున్నట్లు తెలుస్తున్నది విశేషం ఏమిటంటే, భారతదేశానికి ఆయన వచ్చినప్పుడు ఇక్కడ ఎవ్వరూ ఆయనతో ఈ సహాయం విషయం ఎత్తలేదు. ఆమాట ఆయనే ఢిల్లీలో పత్రికా విలేఖరుల గోష్ఠిలో గూడా చెప్పి ఉన్నారు. ఇప్పుడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పత్రికా విలేఖరులతో గోష్ఠి జరుపుతున్నప్పుడు అమెరికా సహాయం పునరుద్ధరణ విషయమై ప్రశ్న రాగా—ఆ సహాయాన్ని మనం ఆపలేదు, వారు ఆపారు. కాబట్టి ఆ విషయం వారే ప్రస్తావించాలి అని ఆమె విశదం చేశారు. ఆమె ఈమాట దేశంలో ఆర్థిక వ్యవస్థ చేస్తున్న ఉమ్మడ్సుకు మాత్రమే గాక, విదేశీ సహాయం విషయంలో దేశంలో ఏర్పడిన కొత్త తత్వానికి గూడా ప్రతీకగా ఉంది.

శ్రీ డి. పి. ధార్

ఆరోగ్యపరిస్థితి

రెండురోజులలో ఆస్పత్రి నుంచి విడుదలయ్యే సూచన

న్యూఢిల్లీ, జూలై 12. విదేశీ వ్యవహారాల శాఖ విభాగ నిర్ణయ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. పి. ధర్ రెండు రోజులలో పంత్ ఆస్పత్రి నుండి విడుదల కావచ్చునని, ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టరు చెప్పారు.

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ బిషేశ్వర ప్రసాద్ నిన్న ఆస్పత్రికి వెళ్ళి శ్రీ ధర్‌ను పరామర్శించి వచ్చారు.

ఆంధ్రా ఉద్యోగుల బదిలీ ఉత్తర్వు

(1 వ పేజీ తరువాయి)

లేకపోయినా ఇక్కడినుంచి ఉద్యోగులను పంపవలసిన అవసరం ఏమిటి?

ముఖ్యమంత్రి: ఇక్కడినుంచి కొందరు ఉద్యోగులు అక్కడకు వెళ్ళాలని భావిస్తున్నారు. అదే అవసరం. శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదాబిస్తూ రాష్ట్రపతి పైకోర్టుకు ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలలో ఇదొకటి అన్నారు. ఒడిలీలు అభ్యర్థిస్తూ అనేక దరఖాస్తులు వస్తున్నాయని. అలాంటివారికి టి. ఎ. ఇవ్వడం జరగదని, కాని ఈ జి. ఒ. క్రింద సౌకర్యం కల్గించబడిందని చెప్పారు.

శ్రీ సి. ఎ. జె. రావు: ఆంధ్రులకు ఈ జి. ఒ. వల్ల అన్యాయం జరుగుతోంది.

ముఖ్యమంత్రి: అన్యాయానికి దారితీస్తే దానిని గురించి గౌరవ సభ్యుడు నాతో మాట్లాడవచ్చు. దీనిని ఉంచాలని చేసే పట్టుబట్టడంలేదు. అన్యాయమైతే రద్దుచేస్తాను. ఆంధ్రప్రాంతం సభ్యులు ఈ విషయం అలోచించి చెబితే ఈ జి. ఒ. రద్దు చేయగలం ఎంతో వర్క్ జరిపి, ఉద్యోగం సౌకర్యం కలుగుతుందనే భావంతోనే నిర్ణయం తీసుకున్నాము దీనిని గురించి కొంత అపోహ ఉన్నట్లు కనిపిస్తోంది. ఆంధ్ర ఉద్యోగుల అభ్యర్థన మైనదే ఈ ఉత్తర్వును జారీ చేశాము, కాని ప్రభుత్వం కావాలని చేయలేదు.

శ్రీ శ్రీకాంతులు: మేము ప్రత్యేకవాదులము కాము ఈ ఉత్తర్వు ఆంధ్ర ఉద్యోగులకే పరిమితం చేశారు. దీనిని అందరికీ వర్తింపచేసే ఉంటే అంగీకరించేవారం ఈ ఉత్తర్వు ద్వారా ప్రభుత్వం ముల్కీ నిబంధనలకన్నా అవలు చెయాలని చూస్తోంది?

ముఖ్యమంత్రి: లేదు. ఆంధ్ర ఉద్యోగులకు సౌకర్యం చేశాము. ఉద్దేశ్యాలు ఉన్నాగానుంటేనే సాంతో బాధ కలుగుతుంది. మిగిలిన ఆంధ్ర ఉద్యోగుల బదిలీని ప్రాంతీయ కారణ జరగకుండా అపుచేయవచ్చు.

జర్మన్-రష్యన్ సంబంధ బాంధవ్యాలు: నాలుగేళ్ల కృషి పరిశీలన

[పశ్చిమ జర్మనీ, సోవియట్ యూనియన్ రోజురోజుకు కడు చేరువవుతున్నాయి. ఐరోపాఖండ సమైక్యతకు, విశ్వశాంతికి ఇది శుభసూచన అనటం నిజం. గత నాలుగేళ్ల కాలంలో ఆ రెండు దేశాల మధ్య జరిగిన వివిధ సమావేశాల్ని, ఒడంబడికల్ని పరిశీలిస్తే—అది నిజమని ధృవపడుతుంది.]

మాస్కోవార్సాల్లో పశ్చిమజర్మనీ చేసుకున్న ఒప్పందాన్ని జర్మన్ పార్లమెంట్ ఆమోదించటంతో ప్రపంచ శాంతికి అడ్డు నిలిచిన ప్రతిష్టంభన తొలగించటానికి తూర్పు—పశ్చిమ ఐరోపా ఖండ దేశాల సమైక్యత అవసరమని గ్రహించిన పశ్చిమ జర్మనీ, తూర్పు ఐరోపాఖండ దేశాలతో సంబంధ బాంధవ్యాలు నెలకొల్పు కోవటం అవసరమని గ్రహించింది. ఫలితంగా జర్మన్ ఏకీకరణ లక్ష్యాన్ని గూడా వో ప్రక్కకు నెట్టి తమ జాతి ఆకాంక్షానికే విరుద్ధమైన రెండు జర్మనీల విధానాన్ని ఆమోదించటం జరిగింది. ఫలితమే సోవియట్‌యూనియన్, పోలాండ్‌లతో ఒడంబడికలు, బెర్లిన్ ఒడంబడిక .....

జర్మని ఏకీకరణ లక్ష్యంగా రెండు జర్మనీల విధానాన్ని రెండు జర్మనీలను గౌరవించే ఒడంబడికలను వ్యతిరేకించే పార్లమెంట్‌లోని ప్రతిపక్షాలు అధికారంలో వున్న విల్లీబ్రాంట్ ప్రభుత్వం పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించి, వీగిపోటం జరిగిందన్న విషయం పాటకులకు సువిదితమే. అంటే—జర్మన్ పార్లమెంట్, మరో మాటలో ప్రజా ప్రతినిధులు శ్రీ విల్లీబ్రాంట్ ప్రభుత్వం పై విశ్వాసాన్ని ప్రకటించడం ద్వారా మాస్కో-వార్సా ఒడంబడికల్ని ఆమోదించారన్నమాట.

జర్మన్ పార్లమెంట్ ఆమోదం పశ్చిమ జర్మన్, సోవియట్ యూనియన్‌లను మరింత చేరువ చేయటమేగాక, ఉభయదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం జరగటానికి కారణమైంది. అంతేకాదు—ఉభయులూ ఆర్థిక వైజ్ఞానిక సాంకేతిక రంగాల్లో సహాయ సహకారాన్ని అందించుకోవటానికి, సమిష్టిగా పరిశోధనా కార్యక్రమాన్ని నిర్వహించటానికి ఒప్పందం చేసుకోటానికి ప్రోత్సహించింది. ఈ విషయంగా ఉభయ దేశాల ప్రతినిధులూ సంయుక్త సమావేశాలు జరిపి వో కార్యక్రమాన్ని రూపొందించటానికి గాను ఉన్నత స్థాయి సంఘాల్ని నియమించడం గూడా జరిగింది.

గత నాలుగు సంవత్సరాల కాలంలో జర్మన్ రష్యన్ ప్రతినిధులు జరిపిన సమావేశాల్ని, చర్చల్ని, ఉభయ దేశాల మధ్య జరిగిన ఒడంబడికల్ని, పరిశీలిస్తే, ఉభయులూ శాంతి సమైక్యతనే లక్ష్యంగా సుస్నేహ బాంధవ్యాల్ని నెలకొల్పటానికి గాను చేసిన కృషి వెల్లడవుతుంది.

అధికార స్థాయిలో మూడు సంవత్సరాల క్రితమే రెండు దేశాల మధ్య చర్చలుప్రారంభమయ్యాయి.

1969 హానోవర్ అంతర్జాతీయ పారిశ్రామిక ప్రదర్శనలు పురస్కరించుకొని, ఉభయదేశాల ఆర్థిక మంత్రులు సమావేశమయ్యారు. అనంతరం జర్మన్ ఆర్థిక మంత్రి సోవియట్ రాజధానిలో రష్యా వాణిజ్యశాఖమంత్రితో చర్చలు జరుపటం జరిగింది. 1969 లో హానోవర్ ప్రదర్శన సందర్భంగానే సోవియట్ యూనియన్‌లో పైప్‌లైనులను నిర్మించే కర్మాగారాన్ని నిర్మించటానికి గాను లోలోగారష్యా,పశ్చిమజర్మనీ 30 మిలియన్ మార్కులు రూ. 6 కోట్లు విలువకు వో కాంట్రాక్టు ఇచ్చింది.

1970 ఫిబ్రవరిలో సోవియట్ యూనియన్‌కు 1400 మిలియన్ మార్కుల—రూ. 280 కోట్లు— విలువకు మానవనరఫరాకుగాను రాకాని గొట్టాల్ని సరఫరా చేయటానికి ప. జర్మనీ, ప. జర్మనీకి 4000 మిలియన్ క్యూబిక్ మీటర్ల సహజవాయువును సరఫరా చేయటానికి సోవియట్ యూనియన్‌లు వో ఒప్పందం చేసుకున్నాయి.

1970—71 మధ్య కాలంలో సోవియట్ జర్మన్ పారిశ్రామిక సంస్థల మధ్య వివిధ పరికరాల సరఫరాకు అసంఖ్యాక మైన ఒప్పందాలు జరిగాయి.

1971 సెప్టెంబరులో జర్మన్ ప్రధాని శ్రీ విల్లీబ్రాంట్ పి. పి. యస్.యు జనరల్ కార్యదర్శి శ్రీ బ్రెజినోవ్‌ను క్రీమియాలో కలుసుకుని మంతనాలు జరిపారు.

అనంతరం 1971 నవంబరులో సోవియట్ మంత్రి మండలికి సంబంధించిన వైజ్ఞానిక, సాంకేతిక సంఘ ఉప అధ్యక్షుడు గివిషియానీ ప.జర్మనీలో పర్యటించి వైద్య, వైజ్ఞానిక, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ప్రముఖ జర్మన్ పారిశ్రామిక సంస్థలు—బేయర్ హెచ్‌స్ట్, హోహ్స్, సైమన్స్ ఇత్యాదితో ఒడంబడికలు చేసుకున్నారు. ఈ నెలలోనే పశ్చిమ జర్మన్—సోవియట్ యూనియన్‌ల మధ్య వివిధ రవాణాను గూర్చిన ఒప్పందం జరిగింది. ఈసందర్భంగా పశ్చిమజర్మనీ ఆర్థికమంత్రి, మాస్కోలో మంతనాలు జరిపి, ఒడంబడికపై సంతకం చేయటం జరిగింది.

ఈ యేడాది జనవరి 26న సోవియట్ యూనియన్‌లో రెండు పోలిటలీన్ ఉత్పత్తి కర్మాగారాల్ని నెలకొల్పేందుకు జర్మన్ సాల్జ్ గిట్టర్ సంస్థ 126 మిలియన్ మార్కులు రూ. 25.2 కోట్లు విలువకు కాంట్రాక్టు పొందుకుంది. ఫిబ్రవరి 27న—టీ.వీ.పుడ్ ఇంటర్నేషనల్, జర్మీఫిల్మ్ సంస్థ 100 మిలియన్ మార్కులు రూ. 20 కోట్లు విలువకు ఫర్నిచర్ యంత్రాల్ని ఎగుమతి చేసింది. మార్చి 6న అదే సంస్థ 188 మిలియన్ మార్కులు రూ. 27.6 కోట్లు విలువకు సోవియట్ యూనియన్‌కు టీవీ.పుడ్‌ను సరఫరా చేయటానికి కాంట్రాక్టు సంతకం చేసింది. ఇనిగాక ఉభయదేశాలకు చెందిన ప్రముఖ సంస్థలు కొన్ని పరస్పర సహకారాన్ని అందచేసుకోటానికి ఒప్పందాలు చేసుకున్నాయి.

1971 నవంబర్‌లో సోవియట్ యూనియన్ ఫ్రాంక్‌ఫర్ట్ ప. జర్మనీలో తొలిగా సోవియట్ బ్యాంక్‌ను నెలకొలింది. ఈ బ్యాంక్ లండన్, బెర్లిన్, పారిస్, వియన్నాలోని సోవియట్ బ్యాంకుల స్థాయిలో తమ శాఖకార్యకలాపాల్ని నిర్వహించుతాయి.

యు. పి. ఎస్.

పాక్ యుద్ధకైదీల విడుదల సమస్య

(1 వ పేజీ తరువాయి)

ఒక విశేషిరి ప్రశ్నించగా, మొత్తం విషయం అంతా పరిశీలింపబడగలదని శ్రీమతి గాంధి సమాధాన మిచ్చారు.

కాశ్మీరులో కాల్పుల విరమణ శ్రేణి వద్ద సమితి పరిశీలకులు ఇకపై నిర్వహించే పాత్ర ఏమి ఉండదని శ్రీమతి గాంధి పునరుద్ఘాటించారు.

కొత్తగా ఏర్పడిన కాల్పుల విరమణ శ్రేణిని సంయుక్త యంత్రాంగం పర్యవేక్షించవలసిన అవసరము కూడా తమకు కనిపించడం లేదని, వెంటనే ఏమి జరిగేది ఉభయ దేశాలకు తెలుసునని తాను భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.

సిమ్లా ఒప్పందం క్రింద సేనలను శాంతియుత పరిస్థితులనాటి శ్రేణి వరకు ఉపసంహరిస్తారా లేక సరిహద్దుల సమీపానికి మాత్రమే ఉపసంహరిస్తారా అని ఒక విదేశీ విలేఖరి ప్రశ్నించగా ప్రధాన మంత్రి సమాధానమిస్తూ ఈ విషయాన్ని రక్షణశాఖవారు, సైన్యాధికారులు నిర్ణయించుకుంటారని చెప్పారు.

బంగ్లాదేశ్ విలేఖరి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ భారత్, పాక్, బంగ్లాదేశ్‌ల మధ్య త్రైపాక్షిక సమావేశం జరుగగలదని వూహాగానాలు గురించి తనకేమీ తెలియదని అన్నారు.

పాకిస్తానుకు, బంగ్లాదేశ్‌కు సంబంధించిన అనేక సమస్యలు కలవని, వాటిని ఆ రెండు దేశాలవారే పరిష్కరించుకోవలసి ఉన్నదని ఏ సమస్యలోనైనా భారత్‌కు కూడా సంబంధం ఉంటే దాని పరిష్కారానికి తప్పక తోడ్పడతామని శ్రీమతి గాంధి చెప్పారు.

మరొక ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ యుద్ధ ఖైదీలపై విచారణ జరగడమనేది బంగ్లాదేశ్‌కు సంబంధించిన విషయమని ఇది జెనీవా ఒప్పందానికి విరుద్ధమేమీ కాదని అన్నారు.

పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాల పునరుద్ధరణ శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకొనడంపై ఆధారపడి వుంటుందా అని ఒక విశేషిరి అడుగగా, దౌత్య సంబంధాలు శాంతి ఒప్పందానికి సంబంధం లేదని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. దౌత్య సంబంధాల సమస్య ముఖ్యమైనదని తాము భావించడం లేదని కూడా ఆమె అన్నారు.

సిమ్లా సమావేశం తరువాత, భారత్‌తో శాంతియుత సంబంధాలు కలిగి ఉండాలని పాకిస్తాన్ భావిస్తున్నట్లు మీరు అభిప్రాయపడ్డారా అన్న ప్రశ్నకు శ్రీమతి గాంధి బదులు చెబుతూ ఇలా అన్నారు:

"మనం శాంతి, సహకారాలతో జీవించాలి తేడా అదేది కీలకమైన అంశం. శాంతి నెలకొన్నప్పుడే ఉపఖండంలోని ప్రజలు పురోగమించడం సాధ్యపడుతుంది. అందుచేత ఒకరి సమస్యలు మరొకరు అర్థం చేసుకోవాలి. శాంతి పూర్వాన్ని అన్వేషించాలి.

యుద్ధములో పాక్ దళాలు భారత్, బంగ్లాదేశ్ సైన్యాధికారుల సంయుక్త మండలికి లొంగిపోయినందున బంగ్లాదేశ్ ప్రమేయం లేకుండా పాక్ యుద్ధ ఖైదీల సమస్య పరిష్కారం కాదని ఆమె అన్నారు.

సిమ్లా ఒప్పందానికి ముందుగా వూహించిన విధంగానే కొన్ని రాజకీయ వర్గాల నుంచి కొద్దో గొప్పో వ్యతిరేకత వచ్చినదని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ ఒప్పందం దృష్ట్యా డిశంబరు 17వ తేదీన పోరాట విరమణ జరిగిన తరువాత కాశ్మీర్‌లో పాక్ దళాలు పట్టుకున్న రెండు గస్తీ చౌకీలను పాక్ ప్రభుత్వం ఖాళీ చేస్తుందా అని ఒ విశేషిరి అడిగారు.

ప్రధాని: ఈ విషయాలన్నింటిపైనా చర్చ జరగవలసి ఉన్నది.

సిమ్లా అధికారుల సభ్యుల్లో భారతక్షేత్రాలు పరితం?

ప్రధాని: జాతకస్థాయిల ప్రాతిపదికపై ఇతర శేషాలతో ఒప్పందాలపై చర్చిస్తారని మేము భావించము. ఏ ఒప్పందాన్నయినా ఆ విధంగా చూస్తే అది హ్రస్వ దృష్టి సంకుచిత భావం అవుతుంది. బాంగ్, పాక్‌లు తమ ప్రయోజనాల కొరకు పరస్పరం సహకరించుకుంటాయా లేదా అన్నదే ముఖ్యమైన సమస్య సిమ్లా ఒప్పందం నాంది మాత్రమే. ఇంతకంటే దీన్ని గురించి నేనేమీ చెప్పలేను. ప్రారంభం కూడా ఎంతో ముఖ్యమైనదే.

కౌన్సిల్లతో చర్చలు

నిక్సన్ ప్రత్యేకదూత కిసింజర్ భారత పర్యటన ఆహ్లాదకరమని అంటూ, అమెరికా సహాయం పునరుద్ధరణ గురించి ప్రస్తావించలేదని, ఆ సహాయం ఆపింది అమెరికాయే గనుక పునరుద్ధరణ ప్రతిక్షేపణలసిదికూడా అమెరికాయేనని ప్రధానమంత్రి శ్రీమతి గాంధి అన్నారు.

నిరుద్యోగులైన విద్యావంతులకు స్వయం ఉపాధి కల్పన పథకాలు ఈ ఏడాదే అన్ని జిల్లాల్లో అమలు

విజయవాడ, జూలై 12: నిరుద్యోగులైన విద్యావంతులకు, సాంకేతిక శిక్షణ పొందినవారికి స్వయం ఉపాధి కల్పించే పథకం ఈ ఏడాది పూర్తి అయ్యేలోగా ఆంధ్రలోని 21 జిల్లాలలోను అమలు చేయటం జరుగుతుంది అని నేటి ఉదయం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ ఆదనపు డైరెక్టర్ శ్రీ భాదర్ ఆలీఖాన్ (ఐ. ఎ. ఎస్.) ఇక్కడి పారిశ్రామికవాడ సమావేశంలో వెల్లడి చేశారు.

కృష్ణాజిల్లాలో ఈ పథకం అమలు చేసేటందుకు అవసరమైన ఏర్పాట్లు పరిశీల నిమిత్తము నేటి ఉదయం శ్రీ భాదరాలీఖాన్ ఇక్కడకు వచ్చారు. స్వయం ఉపాధికల్పనకు దోహదించటంకన్నా నిరుద్యోగ నిర్మూలనకు వేరు మార్గం లేదు. ఈ పథకానికి కేంద్రం పోయిన సంవత్సరం రూ. 76 లక్షలు సహాయం అందజేసింది. జంటనగరాలోను తెలంగాణా జిల్లాలతో కలిపి మరి 14 జిల్లాలలోను ఈ పథకం ద్వారా 3600 మందికి స్వయం పోషక శక్తి ఆధారం ఏర్పడ్డాయి" అని శ్రీ భాదర్‌ఆలీఖాన్ చెబుతూ దేశం మొత్తం మీద ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసిన ఆంధ్రప్రదేశ్ అగ్రగామి అయింది" అన్నారు.

కృష్ణాజిల్లాలో గల నిరుద్యోగులైన విద్యావంతులు టెక్నిక్రాట్‌లు, ఇతర చేతి పనులవారు తమ తమ పేర్లు నమోదు చేసుకునే నిమిత్తము ఈ నెల 20వ తేదీ నుంచి రెండు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఏటిలో ఒకటి మచిలీపట్నం డిప్యూటీ డైరెక్టర్ పరిశ్రమల కార్యాలయం వద్ద, రెండవది, విజయవాడ పారిశ్రామికవాడ కార్యాలయంలోను వుంటాయి.

ప్రభుత్వం ఈ దరఖాస్తుదారులను పరిశీలించి, కేటాయించి ఒక జాబితా రూపొందించే నిమిత్తము ఒక 'కమిటీ'ని కూడా స్థానికంగా నియమించుతున్నది. ఇందులో పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లు, ఐ. టి. ఐ. సంస్థ ప్రిన్సిపల్ పారిశ్రామికవాడ సంఘం ప్రతినిధులు ఇరువురు ఇంకా అవసరమైన ఇతరులు ఉంటారు.

ఈ పథకం క్రిందకు ఎన్నికైనవారికి ప్రభుత్వము అవసరమైన 'పెట్టుబడి'లో 10 శాతం ఋణంగా ఇస్తుంది. ఈ ఋణం, లభ్యర్థి పెట్టుబడి మొత్తం 10 శాతం బ్యాంకులో డిపాజిట్ చేయవలసి ఉంటుంది. తదుపరి బ్యాంకుల ద్వారా తతిమ్మా 80 శాతం ఋణ సహాయం అందుతుంది. ఇదే సాంకేతికేతర విద్య గల వారి విషయంలో అయితే ప్రభుత్వ ఋణ సహాయం 5 శాతం మాత్రం ఉంటుంది. శ్రీ భాదర్‌ఆలీఖాన్ వివరించిన దానిని బట్టి ఈ పథకంలో గల విశేషం ఏమిటంటే ఋణ సదుపాయం, శిక్షణ, పనిముట్లు, మున్నగునవన్నీ ప్రభుత్వం అభ్యర్థి కూడా ఉండి ఇప్పించటమే గాక అభ్యర్థులకు శిక్షణనుకూడా ఇస్తుంది. ఈ శిక్షణ పథకం నిమిత్తాలు రు. 10 లక్షల దాకా కేటాయింపు ఉన్నది. శిక్షణ 'మానేటిమెంటు' రంగంలో అయితే 15 రోజులు కనీస పక్షం ఉంటుంది. లేదే సాంకేతికరంగం అయితే 3 మాసాల దాకా ఉండవచ్చును.

కేంద్రం ఆంధ్రలో ఇంతవరకు అవలంబిస్తున్న జిల్లాల్లో ఈ పథకం యొక్క విజయాన్ని ఎంతో హర్షించింది గనుక ఈ ఏడాది కూడా కేంద్ర సహాయం 76 లక్షలనుంచి కోటి గూపాయల దాకా ఉండగలదని భావిస్తున్నారు. శ్రీకాకుళం, ఒంగోలు, నెల్లూరు జిల్లాలకు తప్ప ఇతర కోస్తా జిల్లాలలో ఈ పథకం లేదు. కృష్ణా జిల్లాతో ప్రారంభించి ఇది అన్ని జిల్లాలకు విస్తరింపబడుతుందని శ్రీ ఖాన్ పేర్కొన్నారు.

శ్రీ ఖాన్ ఈ పథకం వల్ల నడుస్తున్న సంవత్సరంలో 150 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌లకు 250 మంది డిప్లొమా గలవారికి 350 మంది యోగ్యులు అయిన నిరుద్యోగులకు ఉపాధి కలిగింది. నేటి సమావేశానికి స్థానికులైన పారిశ్రామికవేత్తలు, సుమారు ఒక వందమంది అరుగురు స్త్రీలు సహా విద్యావంతులైనవారు హాజరైనారు. తొలుత ఈ పథకం అమలు పట్ల అభ్యర్థులు బ్యాంకులవారు కూడా కొంత అనుమానంతో నెమ్మదిగా వచ్చినా రానురాను అభ్యర్థులు వేల సంఖ్యలో ముందుకు వస్తున్నారని శ్రీ ఖాన్ అన్నారు. కృష్ణాజిల్లాలో 18 వేలమంది దాకా విద్యావంతులైన నిరుద్యోగులు నమోదై ఉన్నట్లు ఒక అంచనా. వీరిలో సాంకేతిక నైపుణ్యం గలవారు 325 మంది, డిప్లొమాలు గలవారు 180 మంది అని అంచనా. అయితే మెట్రిక్యులేషన్ చదివిన వారు 6 వేలమంది దాకా ఉండవచ్చును.

ఏది ఏమైనా ఈ పథకం క్రింద బ్యాంకుల సహకారముతో సాంత కాళ్లపై నిలబడగలవున్న చాలామంది విద్యావంతులకు అవకాశం ఏర్పరచాలన్న ధ్యేయంతో ప్రభుత్వము పనిచేస్తున్నదని అదనపు డైరెక్టర్ అన్నారు. శ్రీ ఖాన్ తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరిజిల్లాలకుకూడా వెళ్లారు.

నేటి సమావేశంలో పలువురు యువకులు తమకు గల సందేహాలను వెలిబుచ్చుతూ ఆస్తిపాస్తులు లేని శ్రేణివారి గతి ఏమిటని? ప్రశ్నించారు. అట్టివారిలో యోగ్యులైనవారిని నిరాశపరచటం జరగదని అధికారి అన్నారు.

అయితే సాంకేతికేతర విద్యావంతులు 'లాండ్రీ' వంటి ఇతర వ్యాపారోద్యోగాలకు కూడా ముందంజ వేయవలసి ఉంటుంది.

పారిశ్రామికవేత్త శ్రీ పలపాని దత్ మాట్లాడుతూ పథకం సద్వినియోగం చేసుకోవాలని యువకులను కోరారు. స్టేట్ బ్యాంకు ఏజెంట్ శ్రీ పి. సుబ్బారావు పథకాన్ని బ్యాంకు దృక్పథం నుంచి వివరించారు. పారిశ్రామికవాడ పారిశ్రామిక వేత్తల సంఘం కార్యదర్శి శ్రీ రాజా, పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సోమయాజులు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రాధాకృష్ణమూర్తి, మున్నగువారు హాజరైనారు.

విజయవాడలో ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

విజయవాడ, జూలై 12: జటపాట పోలీసుస్టేషన్‌కు చెందిన ఇద్దరు పోలీసు కానిస్టేబుల్స్ శ్రీయుతులు రామచంద్రరావు, రాధాకృష్ణమూర్తి అనే వారిపై వీర్యాదు పర్యవసానకారణంగా వారిరువురు సస్పెండు చేయబడినట్లు కేసువిచారణ చేస్తున్నట్లు విజయవాడ పట్టణ అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. ఏ. ఎస్. రెడ్డి చెప్పారు. వీరిరువురు కానిస్టేబుల్స్ గత రాత్రి 8—30 గంటల ప్రాంతంలో ఆటో నగర్‌నుంచి వస్తున్న ఒక వ్యక్తిపై దౌర్జన్యం చేశారన్న ఆరోపణ దరిమిలా ఈ చర్య తీసుకున్నారు. అంతకు పూర్వం నేటి వుదయం బందరు రోడ్డుపై పందలాది జనం గుంపులుగా కూడి పోలీసు స్టేషన్‌ను ఘెరావో చేయటమే గాక సుమారు 2 గంటలసేపు రాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించారు. ఆటో నగర్‌కు చెందిన ఒక కార్మికుడిపై పోలీసులు అవసరంగా దౌర్జన్యం చేశారని, ఆ వ్యక్తి గాయాలతో ఆసుపత్రిలో చేర్చబడ్డారని అక్కడి ప్రజలు చెప్పారు. బాధ్యులైన వారిపై చర్య తీసుకోనేదాకా అక్కడనుంచి కదలేదిలేదని జనం అన్నారు. పోలీసులు పరిస్థితిని అదుపు చేయటానికి కృషి చేసి పరిస్థితులు అదుపు తప్పకుండా చేశారు.

ఏ. ఎస్. పి. వచ్చి ఆరోపింపబడిన పోలీసులపై కేసుసమోదుచేసి విచారణ జరిపించే నిమిత్తం వారిని సస్పెండు చేస్తున్నట్లు చెప్పి జనాన్ని పంపివేశారు. మధ్యాహ్నంవేళకు పరిస్థితి ప్రశాంతంగా వున్నది. పోలీసు కేసుల దర్యాప్తునకు గురియైనట్లు చెప్పబడుతున్న వ్యక్తి ఆసుపత్రిలో కోలుకుంటున్నారు.

—o—

క్యాంగ్‌ట్రిపై సైగాన్ సేనల ముప్పేటదాడి

సైగాన్, జులై 12: దక్షిణ వియత్నాం నౌకాదళాలు, గాలిగుమ్మటం దళాలు నిన్న కమ్యూనిస్టుల అదీనంలోగల క్యాంగ్‌ట్రి పగరంపై మూడు వైపులనుంచి ఆకస్మికంగా దాడులు జరిపారని సైనిక ప్రతినిధి ఒకరు అన్నారు.

దక్షిణ వియత్నాం దళాలు గతవారంలో క్యాంగ్‌ట్రి నగరంలో మూడింట రెండువంతులు భాగం ఆక్రమించుకుని, కమ్యూనిస్టులు తిప్పికొట్టిన దాడి జరపడంలో వెనుకకు ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత దక్షి

ఆంధ్రా యూనివర్సిటీ:

బి. ఇ V; ఎం. ఇ., పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జులై 12 : 1972 మే, జూన్ నెలల్లో జరిగిన డిగ్రీ ఇంజనీరింగ్ పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థులు :—

బి.ఇ V (ఇంటిగ్రేటెడ్) సివిల్ ఇంజనీరింగ్

బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్టు క్లాస్ : 1083 మాత్రం

ఫస్టుక్లాస్ :— 1070 79 101 07 12

సెకండ్ క్లాస్ :— 1067 75 89 95 97 99 100 10 18 21 22

థియరీ

అడ్మినిస్ట్రేషన్ అండ్ కాంట్రాక్ట్స్ : 1066 69 81 86 92 102 03 05 09

థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ iii :— 1066 81 86 92 94 96 102 03 05 09

సాయిల్ మెకానిక్స్ అండ్ ఫౌండేషన్ ఇంజనీరింగ్ :— 1066 69 81 92 102 03 05 09

(ఎ) స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ (iii) (థియరీ) :— 1081 86 102 03 05 09

(బి) స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ (iii) (డిజైన్) :— 1066 92 96 102 03 09 17

ఇరిగేషన్ (ii) వాటర్ పవర్ :— 1069 81 86 92 102 03 05 09

వాటర్ సప్లయి అండ్ శానిటరీ ఇంజనీరింగ్ :— 1066 69 81 86 92 102 03 05 09 17

హైవేస్ ఇంజనీరింగ్ (ii) అండ్ రైల్వేస్: 1066 69 81 92 105

ప్రాక్టికల్స్

సాయిల్ మెకానిక్స్ :— 1066 69 81 86 92 102 03 05 09

ప్రాజెక్టు వీవా వోస్:— 1066 69 81 86 92 102 03 05 09

హైవేస్ ఇంజనీరింగ్ :— 1066 69 81 86 92 96 102 03 05 09

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడును :— 1065 74 76 77 82 84 85 87 88 91 93 104 06 08 13 14 16 19

మెకానికల్ ఇంజనీరింగ్ (మెరైన్ ఇంజనీరింగ్)

డిస్టింక్షన్‌తో ఫస్టుక్లాస్ :— 1352 54

ఫస్టుక్లాస్ :— 1349 50 51 55 56 58

సెకండ్ క్లాస్ :— 1357 మాత్రం

బి. ఇ. V (ఇంటి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్

బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్టుక్లాస్ :— 1134 51 52 58 59 62 74 96 204 12 15

ఫస్టుక్లాస్ :— 1128 31 54 69 75 76 85 92 202 07 08 09 10 11 13 20 22 23 25 29 32

సెకండ్ క్లాస్ :— 1142 50 81 82 91 94 97 98 201 06 19 26 28 35—ఎ 38 40 42 1408 (బి.ఇ III / III మూడు సంవత్సరముల కోర్సు)

థియరీ

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్ :— 1138 61 91ఎ 205 14 27 33

సర్వే మెకానిక్స్ అండ్ కంప్యూటర్ :— 1138 205 27 33

ఎలెక్ట్రికల్ పవర్ స్టేషన్స్ :—1138 61 91ఎ 205 14 33 45

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్ I :— 1138 91ఎ

ఎలెక్ట్రికల్ మెషినరీ II :— 1138 61 91ఎ 205 14 27

ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ II:— 1138 61 91 ఎ 205 14 27 33

జనరేషన్ అండ్ యుటిలైజేషన్ :— 1138 61 91ఎ 205 14 27 33

ఎలెక్ట్రికల్ డిజైన్ డ్రాయింగ్ అండ్ మెటీరియల్స్ :— 1138 91ఎ 205 14 27 33 45

ప్రాక్టికల్స్

ఎలెక్ట్రికల్ మెషినరీ :— 1191ఎ 205 27 33

ప్రాజెక్టు వీవా వోస్:— 1138 91ఎ 205 27 33

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడును :— 1123 26 27 29 40 44 49 60 64 65 66 80 83 87 90 93 203 16 17ఎ 18 36 37 41 44.

బి. ఇ. V (ఇంటి) మెకానికల్ ఇంజనీరింగ్

బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్టుక్లాస్ : 1258 60 69 85 89 93 303 18 22 28 31 32

ఫస్టుక్లాస్ :— 1246 47 50 55 57 59 61 62 70 71 73 74 75 76 82 84 86 87 90 91 92 95 96 310 12 15 16 17 21 24 27 29 30 33 36 37 43 44 45 47

సెకండ్ క్లాసు :— 1253 88 301 09 38 39

1267 నెంబరు విద్యార్థి "హైడ్రాలిక్ మెషినరీ సిస్టమ్స్ (థియరీ), థియరీ ఆఫ్ మెషిన్స్ (II), మెట్రాలజీ అండ్ మెషిన్ టూల్స్ (థియరీ), హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ సబ్జక్టులలో మినహా మిగతా సబ్జక్టులలో కృతార్థులైనారు.

1279 1281 నెంబరు విద్యార్థులు "థియరీ ఆఫ్ మెషిన్స్ (II)"లో మినహా మిగతా సబ్జక్టులలో కృతార్థులైనారు.

1313 నెంబరు విద్యార్థి "హైడ్రాలిక్ మెషినరీ అండ్ సిస్టమ్స్" మినహా మిగతా సబ్జక్టులలో కృతార్థులైనారు.

1354ఎ నెంబరు విద్యార్థి "ఆటోమొబైల్ ఇంజనీరింగ్" మినహా మిగతా సబ్జక్టులలో కృతార్థులైనారు.

1348 నెంబరు విద్యార్థి "హైడ్రాలిక్ మెషినరీ అండ్ సిస్టమ్స్" థియరీలో ఫెయిల్ అయినారు.

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడును :— 1251 52 56 64 77 97 300 04 06 07 46

ఎం.ఇ. ఫస్ట్ సెమెస్టర్ మెకానికల్ బ్రాంచి

మెషిన్ డిజైన్ (ఎన్. ఆర్.)

పూర్తి పరీక్ష :— 58 60 69 72 73

మేథమెటిక్స్ I :— లేరు

మెటీరియల్ టెక్నాలజీ :— 56 62 65 75

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ :— 56 62

థియరీ ఆఫ్ ఎలాస్టిసిటీ అండ్ప్లాస్టిసిటీ :— 56 76

దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడును :— 55 57 77

ఎం.ఇ.ఫస్ట్ సెమెస్టర్ మెకానికల్ బ్రాంచి మెరైన్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్ష :— 81 మాత్రం

మేథమెటిక్స్ I :— 84 మాత్రం

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ : 84 మాత్రం

మెరైన్ పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్:— 84 మాత్రం

మెటీరియల్స్ టెక్నాలజీ :— లేరు

థియరీ ఆఫ్ ఎలాస్టిసిటీ అండ్ ప్లాస్టిసిటీ :— లేరు

85 నెంబరు విద్యార్థి ఫలితం తరువాత ప్రకటించబడును.

ఎం.ఇ. ఫస్ట్ సెమెస్టర్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ బ్రాంచి

(ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్)

పూర్తి పరీక్ష :— 87 88

89 నెంబరు విద్యార్థి లేబొరేటరీ, (సెషనల్ వర్క్), సెమినార్ II (సెషనల్ వర్క్)లలో కృతార్థులైనారు.

———:o:———

జైన దేవాలయంలో పూజలు

విజయవాడ, జూలై 12 : 9వ తేది ఆదివారంనాడు స్థానిక జైన దేవాలయంలో షోడశోపచారాలతో అంగ పూజలు జరిపించారు. సికింద్రాబాదు నాగపులలోనూ పూజలు నిర్వహించినట్లు జైన మతస్థులు తెలిపారు.

బెల్గ్రేడ్‌లో రాష్ట్రపతి శ్రీ గిరి ఇటీవల యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో ప్రభృతులతో మంతనాలు జరిపారు.

మెట్టప్రాంతాలవారికి మేలు కూర్చిన వర్షాలు

దుక్కులు పూర్తికాక డెల్టాప్రాంతం రైతుల ఇబ్బంది: కృష్ణాజిల్లాలో సాగు పరిస్థితి

(స్వకీయ విలేఖరి)

బందరు, జులై 12 : కృష్ణాజిల్లాలోని మెట్టప్రాంతాల్లో చెరువుల క్రింద నారు పోయటం గతవారంనుండే ప్రారంభించబడింది. మెట్ట తరువాత వర్షాలవల్ల చెరువులు నిండాయి. నారు అదునుకు లేక నారు డెల్టా ప్రాంతాలనుండి కొనుక్కుపోతున్నారు. జిల్లాలో అసలు సీజను వర్షాభావంవల్ల కొంత వెనకకు వెళ్లింది. దీని ప్రభావంవల్ల మెట్ట ప్రాంతాల్లో వేయవలసిన వర్షాధారపు పైరులు కొమ్ముపెసర, సజ్జ కొంత ఆలస్యంగా వేస్తున్నారు.

మెట్టపంటలు : సేరుసెనగ, కంది పూర్తిగా విత్తనం వేశారు. వర్షాలు ప్రారంభించి ఎడతెరిపి లేకుండా పడటంతో మధ్య మధ్య విత్తనం వేసేందుకు అదునుదొరక్కవేసిన విత్తనం అక్కడక్కడ నీరు ఎక్కువయి కొంత మొలక దెబ్బతిన్నది.

మొత్తంమీద ఈ ఏడాది మెట్టపంటలు బాగా పండే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

డెల్టా : కాలువలు రాక ముందే నీటి వసరులున్నచోట్ల, ముదురునారు పెంచటం జరిగినా, వేడిగాడ్పులవల్ల ఇవి పెక్కుచోట్ల దెబ్బతిన్నాయి. సామాన్యంగా జూన్ మొదటి వారం ప్రారంభించవలసిన సాగు జూన్ ఆఖరు వారంలో ప్రారంభించటం జరిగినా ఇప్పుడు ముమ్మరంగా సాగుతున్నది.

వర్షాలు, కాలువల నీరు ఒకేసారి రావటంతో కృష్ణాజిల్లాలో దుక్కికి అవకాశం లేక చేనీ ఒక్కసారే తడవటంతో దుక్కివడలేదు. దమ్ముచేయటం రైతులకు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడింది.

అగ్రో ఇండస్ట్రీస్ విజయవాడవారు దమ్ము చేసేందుకు 2 ట్రాక్టర్లతో పెడన, పోలవరం గ్రామాల్లో గంటకు రు. 30 లు తీసుకుని దమ్ముచేస్తున్నారు. లేనివారు పార చెక్కుడులతో దమ్ముచేసి నాటులు వేస్తున్నారు.

ముదురునారుపాసిన మళ్లు వాసకు బాగు పడి నాటుకు సిద్ధమైనా ఒక్కసారి నాట్లు రావడంతో నారుకు తాత్కాలిక యిబ్బంది, కొరత ఏర్పడిందని తెలుస్తున్నది. వర్షంవల్ల అక్కడక్కడ లేతనారు కూడా దెబ్బతిన్నది.

నారులేక నదులు కొంతమందకొడిగా సాగుతున్నాయి. ఎవరికివారు రైతులు చేసుకుంటే చేతకు తొందరపడుతున్నారు. ఈ బాగుచేతకు హామూలుకంటే ఎకరాకు రు. 40 లు అదనంగా ఖర్చు అవుతుందని తెలుస్తున్నది.

ముదురునారుకు లేతనారుకు హామూలుగా తేడా పుంటుందని ఈ తేడావల్ల ఇప్పుడున్న పరిస్థితులవల్ల ఎకరాకు కనీసం నాలుగు బస్తాల ధాన్యం దిగుబడి తగ్గవచ్చని అంటున్నారు. వ్యవసాయ సాగులు లోగడకంటే 20 నుండి 25 రోజులు వెనక్కు వెళ్లటం, వర్షాలు ఆలస్యంగా పడటం కూడా ఇందుకు కారణమంటున్నారు.

లోగడ సెంటుఆరు రు5 నుండి రు6 లు అమ్మితే ఇప్పుడది 10 నుండి 15 రూ. వరకు ధర పలుకుతున్నది.

మొత్తం మీద ఈ ఏడాది అంతా లేతనారే ఉపయోగించటం జరుగుతుందని తెలుస్తున్నది. కూలీలు విషయంలో జిల్లా మొత్తం మీద పురుషులకు రు. 5 లు, ఉదయం 8 నుండి సాయంత్రంవరకు పనిచేస్తే, స్త్రీలకు 2—50 నుండి రు. 3—50 వరకు కూలీలేటు పున్నా, సమయం, అవుసరాలను బట్టి స్త్రీల రేట్లలో కొంత హెచ్చుగురేటలవుతుంది అవకాశాలు ఉన్నాయి

గతవారం చేసిన నారు మరో 10 రోజు లయినా తయారు కాదు.

మొత్తం మీద ప్రస్తుతంతో కృష్ణా జిల్లా పంట భూములకు నీటికి ఏలాంటి కొరతలేదు

కృష్ణాజిల్లాలో రైతులకు అప్పులు

అధిక దిగుబడి వచ్చే రకాలకు ఎకరాకు రు. 500 లు వంతున యిచ్చేందుకు ప్రతి సహకార సంఘంలో ఏర్పాట్లు జరిగాయని, అప్పుడే రు. 10 లక్షలవరకు రైతులకు యిచ్చారని, సుమారు ఒక కోటి రూపాయలు, అప్పరావైతే ఈ మొత్తం నెలకొనేయని కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు అధికార వర్గాలవారు తెలియజేస్తున్నారు.

ఈ అప్పులు ఇప్పటానికి ఆయా సంఘాల స్తోమతును బట్టి వ్యక్తికి 2 నుండి 4 వేల రూపాయలు అప్పు ఇవ్వటం జరుగుతుంది.

ఎరువుల నిమిత్తం వ్యవసాయ శాఖ యిచ్చే ఋణాలు

ఈ సై అప్పులూనక వ్యవసాయశాఖవారు ఎకరాకు రు. 200 లు వంతున ఒకవ్యక్తికి రు. 750 లు మించకుండా ఎరువుల రూపంలో ఏలాంటి హామీలు లేకుండా దరఖాస్తులమీద ఇస్తున్నారు. ప్రత్యేకంగా అధిక దిగుబడి రకాలు పండించే సన్నకారు రైతులకు మాత్రమే ఈ పద్ధతి వర్తిస్తుంది. 10 ఎకరాలలోపు వారేగాక, అంతకు మించి భూవసతి వున్నవారు కూడా అప్పులకు అర్హులట.

ఎరువుల సప్లయి

నాట్లకు ముందుగావేసే కాంప్లెక్సు ఎరువులు నిర్ణీత ధరకన్నా తక్కువ ధరకే ఇప్పుడు సమృద్ధిగా లభిస్తున్నాయి.

నాటిన తరువాత ఉపయోగించే అమోనియా సల్ఫేటు, యూరియా వగైరా ఎరువులు అధిక దిగుబడి యిచ్చే రకాలకు వ్యవసాయశాఖవారు సప్లయి చేస్తారని తెలుస్తున్నది.

బందరు శివారు భూములకు నీరు సరఫరా సరిగాలేదని, మురుగు పారుదల కూడా సరిగా లేదని, జూన్ 2 న వూడ్చవలసిన వూడ్పులు జులై 1 నుండి ప్రారంభించామని, వర్షంవల్ల కొంతనీరు అందింది. ఆ తరువాత మామూలుగా కాలువనీరు కూడా రావటం జరిగిందని, ఎండవల్ల ముదురు ఆకులు పోయాయని, లేత ఆకు బ్భుడుడిస్తుంటే తయారవుతున్నదని, దీని ఖరీదు సెంటు 15 రూ. వరకు ధర వుందని, కూలీలు పురుషులకు 3 నుండి 4—50 రూ. స్త్రీలకు 2 నుండి రూ. 2—50 రేటు వుందని శ్రీ శిష్టాసెట్టి రామకృష్ణయ్య చెప్పారు.

తరగటూరులో కూలీలు మగవానికి రు. 4 లు, స్త్రీ రు. 3 లు రేటు వుంది.

బందరు తాలూకా పోతే పల్లిలో కూలీలలో స్త్రీకి రు. 2 నుండి 2—50, మగవానికి రు. 3 నుండి 4 రూపాయలు.

దిని తాలూకా రామన్న పేటలో స్త్రీకి రు. 3—50 వరకు, పురుషునకు రు. 4 లు వరకు రేట్లు వున్నాయని ఆ ప్రాంత లవారు చెప్పారు.

బందరు తాలూకా గుండుపాలెం రైతులకు ఇంకా నీరు లభ్యం కాక్కుల్లు ఆ ప్రాంతం రైతు శ్రీ కుంభం రాఘవయ్య చెప్పారు. ఈ గుండుపాలానికి రెండుమూతులు త్రవ్వించినా తొట్లు కట్టడంవలన నీరు సరఫరా సవాటుం లేదని, ప్రస్తుతానికి ఆరు అభివృద్ధమయిన నీరు కాలువలకు పెట్టటం జరగలేదని, ఈ ప్రాంతంలోని గుండుపాలెం, రుద్రవరం, గొల్లపాలెం, రంగనాయకంపేట, ప్రాన్‌పేట, పల్లెపాలెం గ్రామాలకు నీటి అవస్థ తప్పటం లేదని, చేలకు నీరుతొడట్టిన గత పట్టం దని, బందరు తాలూకాలో ఇతరచోట్ల ఎకరాకు 20 బస్తాలు పండుతున్నా, ఈ ప్రాంతంలో ఎకరాకు 3 నుండి 5 బస్తాలు మాత్రమే పండుతున్నాయని, స్థగ్రామాల్లో 1350 ఎకరాలు కాలువల క్రింద సాగు చేస్తున్నారని, 200 ఎకరాలకు ఏలాంటి నీటి సదుపాయంలేదని ఈ రాఘవయ్య చెప్పారు.

———:o:———

తిరుపతి కళాశాలల అధ్యాపకుల ధర్నా

తిరుపతి, జులై 12 : వెంకటేశ్వర లా కళాశాల, గోవిందరాజ ఆర్ట్ కళాశాలలనుండి తొలగింపబడిన అధ్యాపకులు, మొన్నటినుండి ఈ రెండుకళాశాలల గేట్లవద్ద ధర్నా చేస్తున్నారు. ఈ రెండు కళాశాలలు తిరుపతి దేవస్థానానికి చెందినవే.

ఈ రెండుకళాశాలలో వాళ్లపట్ల కక్షగట్టి 48 మంది అధ్యాపకులను ఎగ్జిక్యూటివ్ అధికారు తొలగించారు. ప్రభుత్వ ఉత్తర్వులను విస్మరించారు నిబంధనలను ఖాతరు చేయకుండా తమకున్న నిరంకుశ చర్య ఇది అని ఈ అధ్యాపక సంఘం అధ్యక్షుడు నిసర్శించారు. అధికారులు వెంటనే జోక్యం కల్పించుకోవాలని కోరుతూ వారు టెలిగ్రాం పంపారు.

విద్యుత్ రేటుల పెంపుదల అన్యాయం

రైతురక్షణ సంఘ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 12: ఆంధ్రప్రదేశ్ రైతు రక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉమామహేశ్వరరావు యిలా ప్రకటించారు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు వ్యవసాయదారు వినియోగించు విద్యుత్ రేటు యూనిట్ 12 పైసలనుండి 16 పైసలకు పెంచారు. పెంపుదల చేస్తున్న రేట్లు ఆగస్టు మొదటి తేదీనుండి అమలు లోకి వస్తాయి. విస్తరణ కార్యక్రమాల నిధులకొరకు రేట్లు పెంచవలసి వచ్చిందని విద్యుత్‌శాఖ మంత్రి విధాన సభలో చెప్పారు.

మూడవ తరహాకు చెందిన సామాన్య వ్యవసాయదారులు ఉపయోగించే విద్యుత్ రేటులను నాలుగు పైసలు యూనిట్‌కు పెంచుతూ గుత్త పారిశ్రామిక సేత్తలు తమ పరిశ్రమలకు వినియోగించుకునే విద్యుత్ రేట్లను పెంచలేదు. యుధాలాగానే పదకొండున్నర పైసలు యూనిట్‌కు ఉంచారు. ఇదే విధంగా రెండవ వర్గానికి చెంది, గుత్త యజమానులు వగైరా వారు వాడుకునే విద్యుత్ రేట్లను కూడా పెంచలేదు. యుధాలథంగానే ఉంచి ఉన్నారు. రైతుల పైన పెంచడం అన్యాయం, పక్షపాతంగా ఉంది. ఈ నాడు సామాన్య రైతులు అప్పులలో మునిగి ఉన్నారు, వ్యవసాయ ఇర్పులకు అప్పులు దొరకక చాల ఇబ్బంది పడుతున్నారు. కనుక వారు వినియోగించు విద్యుచ్ఛక్తిపై నాలుగు పైసలు పెంచుట అన్యాయం.

ప్రభుత్వం వారు పునరాలోచించి బోర్డు వారి ఈ ప్రతిపాదనను నిరాకరించి రైతులపై ఈ అధిక భారము పడకుండా చూచి న్యాయం చేకూర్చాలన్నారు.

——o:o——

మెట్ట రైతులకు అశనిపాతం

విద్యుత్‌రేట్ల హెచ్చింపుపై శ్రీ వై. వి. కృష్ణారావు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 12 : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు నేడు ఈ క్రింది ప్రకటన చేశారు :

"వ్యవసాయానికి ఉపయోగించే విద్యుచ్ఛక్తి రేట్లను ఆగస్టు 1వ తేదీ నుంచి పెంచుతున్నట్లు విద్యుచ్ఛక్తి శాఖామంత్రిణి శ్రీమతి జయప్రద శాసన సభలో చేసిన ప్రకటన రైతులకు ముఖ్యంగా మెట్ట, వెనుకబడిన ప్రాంతాలలోని రైతులకు ఆశనిపాతమయినది. యూనిట్ విద్యుచ్ఛక్తి రేటును 12 పైసల నుంచి 16 పైసలకు పెంచటం, పూర్తిగా అన్యాయం వినియోగదారులపై దీనివల్ల అధిక మయిన భారం పడుతుంది. రాష్ట్రంలో, రెండు లక్షలకు పైగా వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. నెలకు పది లక్షల ఎకరాలు విద్యుత్ బావుల క్రింద సాగవుతున్నాయి. మెట్ట ప్రాంతాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధి ప్రభుత్వం బాధ్యత. ఇందుకోసం విద్యుచ్ఛక్తిని చవుకగా సరఫరా చేయడం అవసరం. గత ఏడాదికూడా వ్యవసాయ విద్యుత్ రేట్లను పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే రైతుల ఆందోళన మేరకు ఇది కుదరలేదు. పొరుగు రాష్ట్రాలయిన తమిళనాడు, మైసూరులు తక్కువ రేట్లను వసూలు చేస్తున్నవనయంలో మన రాష్ట్రం అసిలే వెనుకబాటు ఉన్న విద్యుత్ రేట్లను పెంచడం సబబుకాదు. విద్యుచ్ఛక్తి రేట్లు పెంపుదల ఉమింపారింగ్ పథకానికోసం శక్తిమంతమయిన ఉద్యమాన్ని ప్రారంభించవలసిందిగా రైతులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సమస్యను పునః పరిశీలించి వ్యవసాయ విద్యుత్ రేటు పెంచింపును ఉపసంహరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తమిళనాడు రైతు ఉద్యమం నుంచి గుణపాఠం నేర్చుకోవలసిందిగా కూడా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

———

ఒంగోలు, జులై 12 : ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి స్వగ్రామం పైన వల్లూరుకు ప్రకాశం శత జయంత్యుత్సవాల సందర్భంగా విద్యుత్‌లో సౌకర్యం సమకూర్చవలసిందిగా ఆ గ్రామ హైస్కూల్ బోర్డు శ్రీ వి. వెంకటకృష్ణయ్యచౌదరులు ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని సంపుకున్నారు. గ్రామానికి పరిసరంలోగల గ్రామాలన్నింటికి విద్యుత్ సౌకర్యం సమకూర్చడం జరిగిందని కూడా పేర్కొన్నారు. (స్వ.ని.)

శ్రీ శంభుప్రసాద్ స్మృతికి వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంతాపం

వరంగల్, జూలై 12 : వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం వారు, అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. ఆచారి అధ్యక్షతన సమావేశమై ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారి అస్తమయం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు. శ్రీ వి. శ్రీనివాసరావు, శ్రీ టి. రాజేశ్వరరావు, శ్రీ జగన్నాథం స్వర్గీయ శంభుప్రసాద్ గారి సేవలను కొనియాడారు.

వరంగల్ పత్రికా రచయితల సంతాపం

వరంగల్, జూలై 12 : పత్రికా రచయితల గృహనిర్మాణ సహకార సంస్థ అధ్యక్షుడు శ్రీ మామిడి జగన్నాథం గారి అధ్యక్షతన సమావేశమైన వరంగల్ పత్రికా రచయితలు ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శంభుప్రసాద్ గారి ఆకస్మిక మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించి ఒక నిముషం మౌనం పాటించారు. స్వ.ని.

తణుకు పట్టణ కాంగ్రెసు సంతాపం

తణుకు, జూలై 12 : తణుకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంకురాత్రి మన్నారావు అధ్యక్షతన ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌మృతికిసంతాప సభ జరిగింది. శ్రీ కాట్రాయిలపల్లి సుబ్బారావు, శ్రీ శివ. శంభుప్రసాద్ నాలుగు దశాబ్దాలపాటు పత్రికా సంపాదకత్వంలో ఉన్నత ప్రమాణములు నెలకొల్పారని నిశ్చయాత్మ నాగేశ్వరరావు సంతాపతీర్మానం చేసిన పరవడిలో ప్రతికకు పడి సారని, వాటిని వృద్ధిలోకి తీసుకు వచ్చారని కీర్తిస్తూ వారి స్మృతికి ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి పామర్లాపురపా ఆంధ్రపత్రిక ద్వారా నేతాజీ కాంగ్రెసుకు శ్రీ శంభుప్రసాద్ ఎనలేని సేవ చేశారని కొనియాడారు. అధ్యక్షులు మాట్లాడుతూ పత్రిక ద్వారానే అనేక మంది రాజకీయ భక్తులు జాతీయోద్యమంలో చురుకు త్యాగం చేశారని ఆంధ్రదేశంలో అనేక మంది రాజకీయ నాయకులకు పత్రికల జీవనోద్యమ అలుగురి ఆలాటి పత్రికకు సంతలుగారు శంభుప్రసాద్ గారు నిర్వహించడం చిన్న విషయం కాదని తెలిపారు. తమ సంతాపాన్ని ప్రకటించారు. శ్రీ అప్పారావు పంతులు సమర్థనం చేశారు.

చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ కల్చరల్ సొసైటీ సంతాపం

చిలకలూరిపేట, జూలై 12 : చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ కల్చరల్ సొసైటీ శ్రీ వాడపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమై ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్ మృతికి సంతాప సభ జరిపింది. శ్రీ కాట్రాయిలపల్లి సుబ్బారావు, శ్రీ శివ. శంభుప్రసాద్ నాలుగు దశాబ్దాలపాటు పత్రికా సంపాదకత్వంలో ఉన్నత ప్రమాణములు నెలకొల్పారని నిశ్చయాత్మ నాగేశ్వరరావు సంతాపతీర్మానం చేసిన పరవడిలో పత్రికకు పడి సారని, వాటిని వృద్ధిలోకి తీసుకు వచ్చారని కీర్తిస్తూ వారి స్మృతికి ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి పామర్లాపురపా ఆంధ్రపత్రిక ద్వారా నేతాజీ కాంగ్రెసుకు శ్రీ శంభుప్రసాద్ ఎనలేని సేవ చేశారని కొనియాడారు. అధ్యక్షులు మాట్లాడుతూ పత్రిక ద్వారానే అనేక మంది రాజకీయ భక్తులు జాతీయోద్యమంలో చురుకు త్యాగం చేశారని ఆంధ్రదేశంలో అనేక మంది రాజకీయ నాయకులకు పత్రికల జీవనోద్యమ అలుగురి ఆలాటి పత్రికకు సంతలుగారు శంభుప్రసాద్ గారు నిర్వహించడం చిన్న విషయం కాదని తెలిపారు. తమ సంతాపాన్ని ప్రకటించారు. శ్రీ అప్పారావు పంతులు సమర్థనం చేశారు.

సమాజావసరాలకు తగినట్లు వస్తూత్పత్తి విస్తరణ

ప్రభుత్వ రంగం సంస్థలకు కేంద్ర మంత్రి సూచన

న్యూఢిల్లీ, జూలై 12 : ప్రభుత్వ రంగంలోని సంస్థలు ఉత్పత్తులను విస్తృతం చేయాలని, కొరతగా ఉన్న వస్తువుల తయారీకి పూనుకోవాలని కేంద్ర పరిశ్రమల అభివృద్ధి శాఖామంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌధురి చెప్పారు.

నేడిక్కడ జరిగిన ప్రభుత్వ రంగం సంస్థ ప్రధానాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అవసరమవుతున్న వస్తువుల సంఖ్య పెరిగిందని,అందుచేత గిరాకీకి తగినట్లుగా వివిధ రకాల వస్తువుల ఉత్పత్తిని ప్రభుత్వ రంగం సంస్థలు చేపట్టాలని ఇందునిమిత్తం సాంకేతిక సిబ్బందిని కూడా అవసరమైన మేరకు సమకూర్చుకోవాలని చెప్పారు.

పెక్కు ప్రభుత్వ రంగం సంస్థలు ఇటీవల మెరుగు పడినవని, రెండు సంస్థలు మినహా మిగతా అన్ని సంస్థలలోను ఉత్పత్తులు గణనీయంగా పెరిగినవని, 1971—72లో 8 సంస్థలకు మొత్తం 969 లక్షల రూపాయల నష్టం వచ్చినదని, అయితే నష్టాలు క్రమంగా తగ్గుతున్నవని మంత్రి పేర్కొన్నారు.

ప్రభుత్వ రంగం సంస్థలకు 1969—70లో 1622 లక్షలు, 1970—71లో 1028 లక్షలు నష్టం వాటిల్లింది.

ప్రభుత్వ రంగం సంస్థల నిర్వహణను మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని అధికారులకు శ్రీ చౌధురి సూచించారు.

ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ ఎం. ఎస్. పథక్ మాట్లాడుతూ, ప్రభుత్వ రంగం సంస్థలు 1974 నాటికి పూర్తి ఉత్పత్తి శక్తిని సాధించాలన్న లక్ష్యంతో కార్యాచరణసంఘం కృషి చేస్తున్నదని చెప్పారు. సిమ్లా ఎ. ఐ. సి. సి. తీర్మానం మేరకు ఈ కార్యాచరణ సంఘం ఏర్పాటు చేయబడింది.

కేంద్ర మంత్రి శ్రీ చౌధురి తన ప్రసంగంలో ఇంజనీర్ల నిరుద్యోగ సమస్యను ప్రస్తావించి, పరిశ్రమలను విస్తరింప చేసే కార్యక్రమం ఉన్న సందర్భాలలో నిరుద్యోగులైన ఇంజనీర్లకు శిక్షణ గరపవచ్చునని ఈ విధంగా ఒకటి రెండు సంవత్సరాలపాటు శిక్షణ ఇచ్చి తగిన ఉద్యోగాలలో నియమించవచ్చునని సూచించారు.

నిరుద్యోగులుగా ఉన్న శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు ఈ సమావేశం ఏర్పాటు తగిన సూచనలు చేయాలని కూడా ఆయన చెప్పారు.

ఆరోగ్యానికి ముందు — వెనుక



పురుషత్వంతక్కువగుట నిద్ర కాలమందు అసంతృప్తి, శుక్లదుష్టమము, వరాల బలహీనత ఇటువంటి అన్ని గుణములు తొలగి మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతంచేసే పేటెంటు సెక్స్‌స్టామినాఇన్ డాక్టర్స్ చౌదరీస్ సంప్రదించి వారి చిట్టి పొందండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి,

స్పెషలిస్ట్ హెడ్ ఆఫీసు ఎదుట, 48/114, పి. సింగరాపుపేట, కర్నూలుఆంధ్ర మరియు దేశీయ ప్రక్కన, ట్రంక్‌రోడ్ నెల్లూరు

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 13/1972 కు సవరణ నెం. 1

పనిపేరు :— రాజీపేట—బలార్షా సెక్షనునూద పెద్దంపేట—మంచిరియల్ మధ్య బంట రైలు మార్గం నిర్మాణం.

బలార్షా—రాజీపేట సెక్షనులో పెద్దంపేట— మంచిరియల్ మధ్య గోదావరి నదిపై కి. మీ. 264/4—265/10 వద్ద నెం. 142 వంతెనకు పూర్తి స్ట్రక్చర్‌లో బెడ్ పరియు బేరింగ్ ప్లేట్స్‌తోసహా 44 నెం. స్పాన్ గర్డర్లు 24.40మీ. (80'—0") క్లియర్ స్పాన్ గర్డర్లు, సరఫరా, ఫ్యాబ్రికేషన్, ఎరెక్షన్ పెయింటింగ్ ప్రైవర్కు.

పైనపేర్కొన్న టెండర్లు స్వీకరించు చివరి తేది 17—7—72ను 17—8—72 సా. 3 గంటల

ఏజెంట్లు కావలెను

1973—గ్లేజ్డ్ పిక్చర్ క్యాలెండర్లకు ఆర్డర్లు పొందుటకై ఏజెంట్లు కావలెను. మంచి కమిషన్. వివరములకు: Theres Calendars, P. B. No. 157, Sivakasi.

గ్యారంటీ కలిగిన
వజ్రాలు, బంగారు నగలు
తయారు చేయువారు
వీకమ్‌సీ జ్యూయలర్స్
1898 నుంచి
112, నేతాజీ రోడ్, మద్రాసు-1
ఫోన్ : 81408
123, మౌంట్ రోడ్, మద్రాసు-6
ఫోన్ : 86242
V.G.7

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు సెక్సుస్పెషలిస్టు (గుప్తరోగ నిపుణులు) మన పట్టణానికి విచ్చేసి వారి వైద్యశాలలో సంప్రదించగలరు. (22 సంవత్సరాల అనుభవం)

డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డ్)

నీరసము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సలవల్ల కూడా నయంచేయబడును.

సంప్రదించు వేళలు: ఉ. 8.00 నుండి 1.00వరకు.సా.4.00నుండిరా.9.30వరకు.

ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితం

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు: మొదట అంతస్తు, గాంధీనగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ-3 ఫోన్: 74618

హెడ్‌ఆఫీసు: మొదట అంతస్తు సెయింట్ మేరీస్ రోడ్, సుమోహరటాకీస్ సికింద్రాబాద్ ఫోన్ 72184

మంగళగిరి టి. బి. ఆస్పత్రి సూపరింటెండెంట్ వ్యవహారం

అవినీతి నిరోధకశాఖ దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 12 : మంగళగిరి క్షయ ఆసుపత్రి సూపరింటెండెంట్ నిధులను దుర్వినియోగం చేసినట్లు వచ్చిన ఆరోపణలను అవినీతి నిరోధక శాఖవారు దర్యాప్తు చేస్తున్నారని వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ ఇబ్రహీంఖలీ అన్సారీ శాసనసభలో ప్రకటించారు.

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ (క.) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ దర్యాప్తుకు దోహదం జరిగేందుకుగాను ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అక్కడి నుండి బదిలీ చేసినట్లు తెలిపారు.

దర్యాప్తు జరిగేవరకూ ఆ సూపరింటెండెంట్‌ను, ఉద్యోగం నుంచి తాత్కాలికంగా తొలగించనందుకు శ్రీ శ్రీకృష్ణ, శ్రీ బి. రత్నసభాపతి నిరసన వ్యక్తం చేశారు. ఆ సూపరింటెండెంట్‌పై 15 నేరాలు ఆరోపించబడినవని, ధీర్యాను చేసిన వ్యక్తిని వివారించకుండా దర్యాప్తు సాగించడం శోచనీయమని శ్రీ శ్రీకృష్ణ విమర్శించారు.

అధికారిపై నేరాలు కనిపిస్తున్నప్పుడు శిక్షించకుండా అతణ్ణి బదిలీ చేయడంలో ఔచిత్యమేమిటని శ్రీ రత్నసభాపతి ప్రశ్నించారు.

మంత్రి శ్రీ అన్సారీ సమాధానమిస్తూ లక్ష రూపాయలు దుర్వ్యయం జరిగినట్లు సభ్యులు చేసే ఆరోపణ వాస్తవం కాదని, 7600 రూపాయలు మాత్రమే దుర్వ్యయం జరిగినట్లు ఆరోపణ ఉన్నదని చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై ఆరోపణలు చేస్తూ వందబడినట్లు చెప్పే నాలుగు అర్జీలలో మూడు మాత్రం ప్రభుత్వానికి అందాయని శ్రీ అన్సారీ వివరించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకున్నదని, వైద్య, ఆరోగ్య శాఖల అడిషనల్ డైరెక్టర్‌ను అక్కడికి పంపి వివారణ జరిపిందని మంత్రి పేర్కొన్నారు. తరువాత ఈ వ్యవహారం, అవినీతి నిరోధక శాఖకు అప్పగించబడిందని ఆయన తెలిపారు.

అడిషనల్ డైరెక్టర్ సమర్పించిన నివేదికను సభ ముందు ఉంచాలని రత్న సభాపతి కోరారు.

ఆ సుప్రతికి తుపాన్ నిధుల నుండి ఇచ్చిన సొమ్ము దుర్వ్యయం చేయబడిందని, శ్రీ శ్రీకృష్ణ ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఆయన విమర్శించారు. అవినీతి నిరోధక శాఖ నుండి నివేదిక అందిన పిదప తగు చర్య తీసుకోవడం జరుగుతుందని మంత్రి హామీ యిచ్చారు.

అల్పసంఖ్యాక వర్గాలకు న్యాయం చేకూర్చే కృషి

ప్రధాని ఆదేశం అమలుకు రాష్ట్రాలలో అధికార యంత్రాంగాలు సమాయత్తం

న్యూఢిల్లీ, జులై 12 : అల్ప సంఖ్యాక వర్గాల వారికి, సమాజంలో బలహీనవర్గాల వారికి న్యాయం జరిగేట్లు చూడవలసిందని ప్రధానమంత్రి ఇచ్చిన ఆదేశాన్ని అమలుపరచడానికి అన్ని రాష్ట్రాలలోనూ అధికార యంత్రాంగాన్ని సమాయత్తపరుస్తున్నారు.

ఈ విషయంలో అప్రమత్తంగా ఉండటంతో ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం పెక్కు రాష్ట్రాలు ప్రత్యేక విభాగాలను నిర్వాటు చేసినట్లు ఇక్కడకు అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఈ సమస్యనుగూర్చి చర్చించేందుకు దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయన్ అధికార స్థాయిలో ఎరంపరగా ప్రాంతీయ సమావేశాలను ఏర్పాటు చేశారు. జూలై మూడోతారీఖుకి యు.పి., బీహార్ అధికారులను కలుసుకొనడంతో ఈ సమావేశాలు ముగుస్తాయి.

అధికారులస్థాయి సమావేశాలకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్స్, తదితర సీనియర్ పోలీసు అధికారులు హాజరయ్యారు.

పరిపాలనా వ్యవస్థ నూతన కర్తవ్యాలను దేశీయాంగ శాఖ కార్యదర్శి ఈ అధికారులకు వివరించారు.

అధికారులు ప్రజలతో వ్యవహరిస్తున్నప్పుడు ప్రభుత్వ విధానాలను, వైఖరులను ప్రతిబింబించాలని ఈ సమావేశాలలో శ్రీ గోవిందనారాయన్ కొక్కి చెప్పారు. అధికారులు మతాతీత దృక్పథాన్ని అనుసరిస్తూ లౌకిక విధానానికి సంబంధించి, సాంఘిక న్యాయం చేకూర్చాలన్న లక్ష్యానికి సంబంధించి దేశానికి గల ప్రతిష్ఠను ఇనుమడింప జేయాలనీ, విక్షణాధికారాలు వినియోగించవలసి వచ్చినప్పుడు బలహీన వర్గాల వారికి అనుకూలంగా వాటిని వినియోగించాలనీ తెల్పారు.

ప్రభుత్వ విధానాలకు ముప్పు కలిగించే వారిపై విధాపేసి ఉంచేందుకు ప్రతి రాష్ట్రంలోనూ గూఢచారి శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి, కల్లోలాలను రెచ్చగొట్టడానికి జరిగే ఆలోచనలను గమనించాలని దేశీయాంగ శాఖ కార్యదర్శి సూచించారు.

అల్పసంఖ్యాక వర్గాలవారికిగాని, బలహీన వర్గాలవారికిగాని హాని కలిగించే పరిస్థితులను తక్కబరచడం జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్ల వ్యక్తిగతమైన బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. ఇలాంటి సందర్భాలలో గొడవలు జరిగే సూచనలు అందగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనీ, అయితే ఇందుకు అనుసరించే వైఖరి కక్షోల్లాలను చక్కబరచడంలోనూ లేదా శాంతి భద్రతల పరిస్థితిని అదుపు చేయడంలోనూ అనుసరించే వైఖరికి భిన్నమైనదిగా ఉండాలనీ ఆయన తెల్పారు.

ఈ సందర్భంలో శ్రీ గోవిందనారాయన్ ఆంతరంగిక భద్రతా చట్టం, క్రిమినల్ లా సవరణ చట్టం శిక్షాస్మృతి 108 సెక్షన్లలోని నిబంధనలను, వాటి సవరించి అధికారులకు లభ్యంకాగలఅధికారాలను వివరించారు.

ఇప్పుడు సంకల్పించిన కల్లోలిత ప్రాంతాల (ప్రత్యేక న్యాయస్థానాలు) బిల్లు వల్ల అధికారులకు మరికొన్ని అధికారాలు సంక్రమించగలవని కూడా ఆయన చెప్పారు.

పోలీసు దళాలను ఆధునికం చేయడంలో తోడ్పడేందుకు కేంద్రం ప్రత్యేకించి రు 7 కోట్లు వినియోగించుకొనవలసిందని రాష్ట్రాలను కోరడం జరిగింది.

భాషాసమస్యకు సంబంధించినంతవరకు అల్పసంఖ్యాక వర్గాలవారికి సకల విద్యాసదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రుల సమావేశంలో వ్యక్తమైన సెంటిమెంట్ అభిప్రాయాన్ని అధికారులు అమలుపరచవలసి ఉంటుంది.

—:o:—

సకాలంలో రాబడి పన్ను చెల్లించండి

శ్రీకాకుళం కలెక్టరు విజ్ఞప్తి

శ్రీకాకుళం, జూలై 12 : పన్నులు చెల్లించే వారు సరయిన లెక్కలు తయారు చేయాలని, పన్నులు సకాలంలో చెల్లించాలని జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఇన్‌కంటాక్సు వారు నిర్వహిస్తున్న ప్రజా సంబంధాల వారోత్సవంకు ఆయన ప్రారంభం కావించారు. ఎలా సకాలంలో పన్నులు చెల్లిస్తే అభివృద్ధి పథకాల అమలుకు తోడ్పడగలదో అన్నారు.

ఇన్‌కంటాక్సు అధికారి శ్రీ వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు పన్నులు చెల్లించ వలసినవారు సకాలంలో చెల్లించ వలసిందిగా ఆయన కోరారు. పన్నులు చెల్లించడం బరువు భారంగా భావించ రాదన్నారు.

ఇన్‌కంటాక్సు అధికారి వందన సమర్పణ చేశారు.

పశువులకు పచ్చిమేత అధిక ఉత్పత్తి ఆవశ్యకత

మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 12: రాజేంద్రనగర్ బ్లాక్‌లోని తొండుపల్లి గ్రామంలో జులై 7 న పశుగ్రాసం అభివృద్ధి వారోత్సవం నుగింపురోజు సందర్భంగా రైతులనుద్దేశించి వ్యవసాయం పశుసంపదమంత్రి శ్రీ కాకానివెంకటరత్నం మాట్లాడుతూ, యీ విధమైన వారోత్సవాలు జరుపుతున్నది దేశంలో ఒక్క మనఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అని చెప్పారు.

పశుగ్రాసం తగినంత లేనియెడల తగినంత క్షీరోత్పత్తి జరుగదని అన్నారు. పశుగ్రాసం కొరత వలనే తెలంగాణాలో గత నవంబరులో పాల ఉత్పత్తి 80 వేల లీటర్లనుంచి, 14 వేల లీటరులకు పడి పోయిందని శ్రీ కాకాని పేర్కొన్నారు.

మేలు జాతి పశువులు, తగినంత పచ్చిగడ్డి నేత లేనిచో, పాడిపరిశ్రమ లాభదాయకం కాజాలదు అని మంత్రి చెప్పారు.

రైతులు తమ భూమిలో కొంతమేర బలకరమైన పశుగ్రాసం సాగుకు కేటాయించాలి అని సలహా యిచ్చారు. విజయవాడ ప్రాంతములో రైతులు వరి పండించే భూములలో కొంతమేర పశుగ్రాసం పండించి పాడ్యారా లాభం గడిస్తున్నారని కూడా ఆయన తెలిపారు.

పశుగణాభివృద్ధి కోసం పచ్చిగడ్డి పంటి నుంచి నేత ఆవశ్యకతను సభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. భోజరెడ్డి నొక్కి చెప్పారు.

పశువులకు బాగా రుచిగా వుండే బలవర్ధకమైన పచ్చి మేతను పండించే అవసరమును రైతులకు తెలియజేయటానికి ప్రతి ఏటా, పశుగ్రాసం అభివృద్ధి వారోత్సవాలు జరుపబడుతున్నవని. అంతకు ముందు తమ స్వాగతోపన్యాసంలో పశుసంవర్ధకశాఖ డైరెక్టరు డాక్టర్ బి. ఎ. షిరాజీ పేర్కొన్నారు. ఎక్కువ తొందరగా కోతకు రాగల రకం పచ్చి మేతను, ఆయా ప్రాంతాల్లో తగిన రకాలు తెలుసుకొనుటకు పరిశోధన నిర్వహించబడుతున్నదని ఆయన అన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం పశుగ్రాస పరిశోధన అధికారి శ్రీ హనుమంతరావు వివిధ పశుగ్రాసపు రకాలను మార్చి పండించడం గురించి మాట్లాడారు.

రాజేంద్రనగర్ బ్లాకు సమితి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి కూడా ప్రసంగించారు.

గ్రామ రైతులకు మంత్రి అధికోత్పత్తి వుండే పశుగ్రాసపు విత్తనాలను పంచియిచ్చారు.

గ్రామానికి చెందిన ఉల్లిపాలెంకుడెన రైతు శ్రీ భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

బకింగ్‌హామ్ కాలువ మరమ్మతు

రు. 5 లక్షల కేటాయింపు : ఉప ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు,జూలై 12: మదరాష్ట్రంలో బకింగ్‌హామ్ కాలువ పొడవు 160 మైళ్లనీ, గత ఏడాది ఈ కాలువకు మరమ్మతులు మొదలయిన నాటికై రు 562403 ఖర్చు చేశారని నేడు శాసనసభలో శ్రీ డి. వెంకటేశం ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సమాధానం చెప్పారు.

మరొక ప్రశ్నకు ఆయన జవాబు ఇస్తూ గత ఏడాది ఒక మైలు పొడవు కాలువకు మరమ్మతులు మొదలయినవి జరిగాయనీ, ఈ ఏడాది మరొక మైలు పొడవు కాలువ మరమ్మతులకు రు 5 లక్షలు కేటాయించ నున్నారనీ చెప్పారు. ఈ కాలువ మరమ్మతులు పూర్తి కావడానికి అయిదారు సంవత్సరాలు పట్టగలదన్నారు.

ఈ కాలువ అభివృద్ధివల్ల రాష్ట్రంలో రవాణాకు ప్రయాణాలకు పెద్ద సౌకర్యం కలుగ గలదన్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి జవాబిస్తూ పాడుపు విధానాన్ని అనుసరించవలసిన భూస్వామ్య ప్రయోజనాలను అప్పగించుటకు నిర్ణీత ప్రయాణ భూమిని పెంచే ప్రతిపాదనమన్నాయి దాపేసినట్లు చెప్పారు.

ఉపప్రశ్నకు జవాబిస్తూ ఈ ఉద్యోగులు

శ్రీ ఎన్. సి. సేన్‌గుప్తా

భారత ప్రభుత్వ బ్యాంకింగ్ శాఖ కార్యదర్శిగా నియామకం

న్యూఢిల్లీ, జూలై 12 : పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వుంటున్న శ్రీ ఎన్. సి. సేన్‌గుప్తా భారత ప్రభుత్వపు బ్యాంకింగ్ శాఖ కార్యదర్శి పదవిని స్వీకరించనున్నారని తెలుస్తున్నది.

పశ్చిమబెంగాల్ సైన్యాధ్యక్షులు కమిషనర్ గా వుంటున్న శ్రీ ఎ. నియోగి స్థానంలో శ్రీ సేన్‌గుప్తా కార్యదర్శిగా నియమితులు కానున్నారని తెలుస్తున్నది.

బి. డి. బులా ప్రమోషన్ పొందడానికి అర్హుడే అన్నారు.